అనుదినం జనపక్షం
# నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
శుక్రవారం 19 మే 2023

### 325 కొనుగోలు కేంద్రాల ద్వారా లక్షా 76 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

నవతెలంగాణ- భువనగిరి రూరల్

జిల్లాలో యాసంగి 2022 -23 సంవత్సరానికి గాను ధాన్యం ను 325 కొనుగోలు కేంద్రాల ద్వారా లక్ష 76,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపీకృష్ణ తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రైస్ మిల్లర్లకు తగినంత మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని ధాన్యం దిగుమతులు ఎటువంటి జాబ్ లేకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా వివిధ శాఖలు సమన్వయంతో, తాలు, తరుగు పేరుతో మిల్లర్ల నుంచి ఎదురవుతున్న సమస్యలు, రవాణా, గోనే సంచిల సరఫరా, ట్యాబ్ ఎంట్రీ, ధాన్యం చెల్లింపులు వివిధ సమస్యలకు సత్వర పరిష్కారాన్ని చూపేందుకు జిల్లాలో 799152 0554 టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలుపై ఏ విధమైన సమస్యలున్నా టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

### ఉష్ణోగ్రతలు

| | గరిష్ఠ | కనిష్ఠ |
|---|---|---|
| నల్లగొండ | 44.8° | 25.0° |
| సూర్యాపేట | 43.9° | 32.7° |
| యాదాద్రిభువనగిరి | 42.5° | 31.9° |



## ఢిల్లీలో పోరాడుతున్న రెజ్లర్లకు న్యాయం చేయాలి

- ప్రజా సంఘాల పోరాట వేదిక

నవతెలంగాణ-నల్లగొండ

ఢిల్లీలో పోరాడుతున్న రేజర్లకు న్యాయం చేయాలని, ఎంపీ బ్రిజ్ భూషణ్‌ని తక్షణమే ఎంపీ పదవి నుండి తొలగించి అరెస్టు చేయాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టీ.సాగర్ డిమాండ్ చేశారు. గురువారం (ఏఐకేఎస్, సీఐటీయూ, ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, వ్యకాస) ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో పట్టణంలో సుభాష్ విగ్రహం దగ్గర ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ వ్యతిరేకంగా ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద రేజ్లర్లు నిరసన తెలుపుతున్నారు. డబ్ల్యూ ఎఫ్ఐ చీఫ్‌తో పాటు అందులో పని చేస్తున్న మరికొందరు కోచ్‌లు తమపై లైంగిక వేధింపులు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రముఖ మహిళా రేజ్లర్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకున్నా కూడా స్పందన లేదు అంతర్జాతీయంగా పతకాలు సాధించి దేశానికి గౌరవాన్ని ప్రతిష్టను తెచ్చి పెడుతున్న ఒలంపిక్ పతక విజేతలతో సహా మన అగ్రశ్రేణి క్రీడాకారులు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఎంపీని రక్షించేందుకు ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. దేశ రాజధానిలో లైంగిక వేధింపులు గురి చేసిన ఎంపీని కఠినంగా శిక్షించాలని, పోరాటానికి దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్న ప్రధాని మాత్రం నోరు విప్పకుండా విద్వేష భరితమైన సినిమాలను ప్రమోట్ చేసే పనిలో మాత్రం బిజీగా ఉన్నారని చెప్పారు. బేటి పడావో బేటీ బచావో అని నినాదం ఎక్కడ అని, మహిళల రక్షణ కల్పించలేని ప్రధాని మోడీ గద్దె దిగాలన్నారు. రెజ్లర్లు చేస్తున్న పోరాటానికి అఖిలభారత స్థాయిలో ప్రజాసంఘాల నాయకులు వారి ఆందోళనకు మద్దతు తెలిపి దేశవ్యాప్తంగా నిరసన జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బత్తుల హైమావతి, ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోలబోయిన వరలక్ష్మి, పాలడుగు ప్రభావతి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, కూన్‌రెడ్డి నాగిరెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ప్రజా సంఘాల నాయకులు బండ శ్రీశైలం, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, జిట్ట సరోజ, మంగారెడ్డి, కుంభం కృష్ణారెడ్డి, భూతం అరుణ, పోలే సత్యనారాయణ, అద్దంకి నరసింహ, పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, నాగమణి, ధనమ్మ సుల్తానా, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి

- ప్రభుత్వం సానుకూలతతో త్వరలోనే మంచి రోజులు
- శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ

రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని, ప్రభుత్వం, సీఎం కేసీఆర్ కూడా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉన్నారని, అతి త్వరలోనే మంచి రోజులు వస్తాయని శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చెప్పారు. గురువారం రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో నల్లగొండలోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్య అతి త్వరలోనే పరిష్కారమవుతాయని, సీఎం కేసీఆర్ అన్ని విధాలుగా ఆలోచించి సమాజంలోని అన్ని వర్గాలను అభివృద్ధి చేయడంలో చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. రేషన్ డీలర్ల సమస్యలను కూడా తన వంతుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు.నల్గొండ జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షుడు పారపల్లి నాగరాజు మాట్లాడుతూ రేషన్ డీలర్లు చాలీచాలని కమిషన్లతో గత 40 సంవత్సరాలుగా పనిచేస్తూ ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాల పోషణ ఇబ్బందులకు ఎదుర్కొంటున్నామని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటినుండి ఇప్పటివరకు కూడా పలుమార్లు ప్రభుత్వ యంత్రాంగాన్ని, మంత్రుల, ప్రజా ప్రతినిధులను కలసి అనేకసార్లు మా సమస్యల పరిష్కరించాలని కోరామన్నారు. రేషన్ డీలర్లకు వేతనం ఇవ్వాలని, 5 గురు మంత్రులతో కూడిన సబ్ కమిటీ నివేదికను బహిర్గతం చేసి దానికనుగుణంగా సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఏనుగుమల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ, కోశాధికారి కోటగిరి సూర్యనారాయణ, నల్లగొండ నియోజకవర్గ రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణ, కంటి వెలుగు, నర్సరీలను సందర్శించిన కలెక్టర్



నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట, గౌరయిపల్లి గ్రామాల్లోని ధాన్యం సేకరణ కేంద్రాలను గురువారం కలెక్టర్ పమేలాసత్పతి సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం మిల్లులకు పంపే ముందు నిర్ణీత శాతం తేమ ఉండేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని, ధాన్యం తూకం వేసి మిల్లులకు పంపిన వెంటనే అట్టి రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, తద్వారా రైతుల కు త్వరగా వారి వారి ఖాతాలకు డబ్బు విడుదల అయ్యే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎప్పటికప్పుడు గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలి అని సూచించారు. గౌరాయి పల్లి లో కంటివెలుగు క్యాంపు ను సందర్శించి క్యాంపు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఇప్పటివరకు కంటి పరీక్షలు జరిగిన వారి సంఖ్య ఇంకను జరగ వలసిన వారి వివరములు, అందజేస్తున్న కళ్లజోళ్ల వివరాలు పరిశీలించారు. అనంతరం మాసాయిపేట నర్సరీని సందర్శించారు. నర్సరీ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ వంశీకృష్ణ, పీఏసీఎస్ అధికారులు, ఐకేపీ అధికారులు, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ విత్తనాల నివారణకు ప్రత్యేక నిఘా

- ప్రత్యేక బృందాల ఏర్పాటు
- రైతులు నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దు
- వీడియోకాన్ఫరెన్స్‌లో ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ

నకిలీ విత్తనాల నివారణపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఎస్పీ కే.అపూర్వరావు అన్నారు. వానాకాలం సీజన్లో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యంగా, నకిలీ విత్తనాలు నివారణ అంశంపై గురువారం పోలీస్, వ్యవసాయశాఖ అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ..నకిలీ విత్తనాలు సరఫరా జరిగి రైతులు నష్టపోక ముందే అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, దీని కోసం జిల్లాలోని ప్రతీ సబ్ డివిషన్, సర్కిల్, మండల స్థాయిలలో పోలీస్, వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వీరు 24 గంటలు అందుబాటులో ఉంటూ నకిలీ విత్తనాలు సరఫరా చేసే వారి పట్ల నిఘా పెడుతూ కేసులు నమోదు చేయబడతాయన్నారు. డీలర్లు తాము అమ్ముతున్న విత్తనాల షాప్‌లలో స్టాక్ బోర్డులు, లైసెన్సులు తప్పని సరిగ్గా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని, స్టాక్ రిజిస్టర్, బిల్ రిజిస్టర్స్ సక్రమంగా నిర్వహించేలా చెక్ చేయాలని, విడి విత్తనాలు అమ్మకుండా చర్యలు తీసుకోవాలని, విత్తనాల ప్యాకెట్లపైన లేబుల్ పరిశీలించి గడువు దాటినా విత్తనాలను అమ్మకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన కంపెనీ విత్తనాలను అమ్మేల చూడాలన్నారు. నకిలీ విత్తనాలపైన రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్నవారి పై నిఘా ఉంచాలని సూచించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మేవారిపైన పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయబడతాయని తెలిపారు. రైతులు విత్తనాలు కొనే ముందు నాణ్యమైన విత్తనాలు మాత్రమే కొనాలని నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కేఆర్‌కే. ప్రసాదరావు, జిల్లా వ్యవసాయ అధికారి సుచరిత, డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, ఏడిఏ హుస్సేన్‌బాబు, ఏవో కీర్తి అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు నో పరిహారం

- చివ్వెంల మండలంలో ఒక్కరైతు పేరు కూడా పంట నష్టపరిహారం జాబితాలో లేకపోవడం ఆశ్చర్యం
- మంత్రిగారు.. జర మండల రైతులను పట్టించుకోవాలని విన్నపం

నవతెలంగాణ- చివ్వేంల

రాష్ట్రంలో కురిసిన వడగండ్ల వర్షం కారణంగా జరిగిన పంట నష్టం అంచనాలు తప్పాయి. ప్రాథమిక అంచనాలతో పోలిస్తే ఫైనల్ రిపోర్టులో లెక్కలు తారుమారయ్యాయి. కురిసిన అకాల వర్షాలు వడగండ్లు రైతును కుంగదీశాయి. మొత్తం పంటలు కనీసం 33 శాతం క్రాప్ లాస్ ఉండాలనే రూల్ కారణంగా చివ్వేంల మండలంలో 22వేలా200 ఎకరాల్లో వరిసాగుచేశారు. అకాల వర్షాలకు 1081 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు మండల అధికారులు పైకి నివేదిక పంపారు. 33శాతం కంటే తక్కువగా నష్టం ఉండడం వల్ల జాబితాలో లేరని అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా అకాల వర్షాలు వడగండ్ల వల్ల రైతులు నష్టపోయారని, నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని ఎకరానికి 10000 ఇస్తామని భరోసా ఇస్తే అధికారులు తప్పుడు సమాచారం పంపిచారని, పంట నష్టం అంచనా వేసే విషయంలో వ్యవసాయ శాఖ అధికారులపై పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. రైతు వేదికల వద్ద కూర్చొని స్థానిక ప్రజాప్రతినిధులను అడిగి పంట నష్టాన్ని అంచనా వేశారని విమర్శలు ఉన్నాయి. వాస్తవానికి ఏవో, ఏఈవోలు క్షేత్రస్థాయిలో పంటలు దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించి ప్రతి ఎకరాను అంచనా వేసి నివేదిక సమర్పిస్తే రైతులకు పరిహారం అందేదని వ్యవసాయ కార్మిక



సంఘం నాయకులు విమర్శిస్తున్నారు. ఒక్కో రైతు ఎకరానికి సేద్యం కోసం రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు పెట్టుబడులు పెట్టారు. అయితే ప్రభుత్వం ఇస్తున్న ఎకరాకు రూ.10000 పరిహారం అందితే రైతులు కొంతమేరకైనా గట్టెక్కే అవకాశం ఉండేది.

**మంత్రి గారు చివ్వేంల మండల రైతుల పైన జాలి చూపించండి...**

చివ్వేంల మండలంలో అకాల వర్షం, వడగండ్ల వల్ల వరి పంట నేలవాలి ధాన్యం రాలిపోయింది. అయితే 33శాతం లోపే నష్టం వాటిల్లిందని మండలంలోని పంట నష్టపోయిన రైతుల పేర్లు జాబితాలో రాకపోవడం పట్ల రైతులు ఆవేదన చెందుతున్నారు. మంత్రి జగదీష్ రెడ్డి చొరవ తీసుకొని రైతులు నష్టపోకుండా ప్రభుత్వంతో మాట్లాడి నష్టపరిహారం అందే విధంగా కృషి చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**రైతాంగాన్ని ఆదుకోవాలి**

**వ్యవసాయకార్మిక సంఘంజిల్లాప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు**



ఇటీవల కురిసిన అకాల వర్షం వడగళ్ల వాన వల్ల సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో వరి, మిర్చి, మామిడి తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న పంటలను సర్వేనెంబర్ ఆధారంగా విచారణ జరిపి పంట నష్టాన్ని అంచనా వేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో జిల్లాలో లక్షలాదిగా నష్టపోయిన రైతాంగం ప్రభుత్వసహాయం అందక లబోదిబోమంటున్నారు. ప్రతి ఎకరాకు 25 వేల నుండి 30 వేల వరకు రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. ఇప్పటికైనా అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి రైతాంగానికి న్యాయం చేయాలి. లేనియెడల రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం.

**33 శాతం కంటే తక్కువగా నష్టం ఉండడంతో పేర్లు రాలేదు**

**మండల వ్యవసాయాధికారి ఆశాకుమారి**

33శాతం కంటే తక్కువగా పంట నష్టం జరగడం వల్ల మండలంలో ఏ ఒక్క రైతుకు కూడా నష్టపరిహారం జాబితాలో పేరు రాలేదు.



## నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు. గురువారం మధ్యాహ్నం సూర్యాపేట పట్టణంలోని కూడా కూడా ప్రాంతంలో నిర్మాణం జరుగుతున్న నూతన కలెక్టరేట్ కార్యాలయ భవన పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి ఇటీవల నూతన కలెక్టరేట్ భవనాన్ని ఆకస్మికంగా సందర్శన చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు, దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు ,జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ కలసి పనులను వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. నూతన సమీకృత భవన్ లో ఉన్న ప్రతి డిపార్ట్మెంట్లో పనులు వేగంగా జరగాలని లేబర్ ,మెటీరియల్ పెంచి పనులు వేగంగా జరగాలని కలెక్టర్ తెలిపారు. జూన్ మొదటివారం కల్లా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ సి నరసింహ నాయక్, ఈ ఈ ఎం యాకూబ్ అలీ పాల్గొన్నారు..



## సీఎం కప్ క్రీడాపోటీల మైదానం పరిశీలన

నవతెలంగాణ - భువనగిరి

జిల్లాకేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో నిర్వహించే సీఎం కప్ నిర్వహణ జిల్లా కన్వీనర్ జిల్లా యువజన , క్రీడల అధికారి కే ధనంజనేయులు, జిల్లా కమిటీ మెంబెర్ మునిసిపల్ కమిషనర్ భువనగిరి నాగిరెడ్డి తో కలసి క్రీడా మైదానం, ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించారు. మండల స్థాయిలో నిర్వహించిన క్రీడా అంశాలలో ఎంపిక కాబడిన క్రీడాకారులు ఈనెల 22 నుండి 24 వరకు నిర్వహించే జిల్లాస్థాయి క్రీడా పోటీలలో 17 మండలాల నుండి 2744 మంది పురుషులు మహిళా క్రీడాకారులు జిల్లా స్థాయి లో జరిగే వివిధ రకాల పోటిలలో పాల్గొంటారు. కబడ్డీ నుండి 17 జట్లు, వాలీ బాల్ నుండి 17 జట్లు, కోకో నుండి 9 టీంలు, అథ్లెటిక్స్ లో 100 ఫుట్బాల్ నుండి 5 టీంలు పాల్గొంటారన్నారు. పాల్గొనే క్రీడాకారులు వారి కోచ్ లతో 22 తేదీ ఉదయం 7 30 నిమిషములకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలుర భువనగిరి నందు రిపోర్ట్ చేయాలన్నారు. సమాచారం కోసం 8309992451 ను, జిల్లా యువజన,క్రీడల కార్యాలయం ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ బిల్డింగ్ ఎస్4 ను నందు సంప్రదించాలని పేర్కొన్నారు.

## ప్రమాద బాధితునికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని గోరింకలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ కుమారుడు మదన్ సాయి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. గురువారం టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ప్రమాద బాధితుని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జాజుల నాగయ్యగౌడ్, పల్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కుంచం లింగయ్య, నర్సింగ్ విజయ్, కుంచం సోమయ్య కొమ్ము చింటు, జాజుల జగన్, జాజుల శంకర్, కొమ్మనబోయిన శంకర్, ముదుదుడ్ల శంకర్, ప్రవీణ్, సాయి, సిద్ధు, శివ, లోకేష్, నరేష్ ఉన్నారు.



### కేంద్రం రైతాంగానికి ఇచ్చిన హామీలను

## అమలు చేసేంతవరకు పోరాడుదాం

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్



నవతెలంగాణ-నల్లగొండ

కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాత పూర్వకంగా ఇచ్చినా హామీలు పూర్తిగా వైఫల్యం చెందిందని, ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు పోరాడుదామని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. సాగర్ అన్నారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం వీ. వెంకటేశ్వర్లు అధ్యక్షతన గురువారం నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరల చట్టం చేస్తానని, విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరిస్తామని హామీ ఇచ్చిందని, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయక పోగా మరిన్ని భారాలను రైతులపై మోపేందుకు పూనుకుంటున్నదని విమర్శించారు. సహకార రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకుందని పేర్కొన్నారు. రైతులకు రుణమాఫీ చేసేందుకు ముందుకు రాని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్లు కట్టబెడుతున్నారని విమర్శించారు. పీఎం కిసాన్ పథకాన్ని క్రమంగా కుదిస్తున్నదని, అటవీ హక్కుల చట్టాన్ని నీరుగార్చే విధంగా సవరణలు తీసుకొచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా 500 రైతు సంఘాల ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వరి కొనుగోలు వేగంగా చేయాలని, అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు కౌలు రైతులతో సహా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి కున్‌రెడ్డి నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం, ఐతరాజు నర్సిమ్మ, మల్లి వెంకటయ్య, కుంభం కృష్ణారెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, చౌగాని వెంకన్న, నా పాల్వాయి రామిరెడ్డి, గోలి వెంకట్‌రెడ్డి, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, కంచర్ల ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ



నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఉపాధి హామీలో కూలీలకు నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని వడపర్తి గ్రామంలో ఉపాధి కూలీల పని ప్రదేశాన్ని సందర్శించి వారితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలల నుండి కూలీలకు రోజు కూలి ఎంత వస్తుందో తెలియక చేసిన పనికి మూడు నెలలు గడిచిన డబ్బులు రాక కుటుంబాల పోషణకు అనేక అవస్థలు పడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉన్నదన్నారు. గతంలో పార, గడ్డపార, తట్టలు, సమ్మర్ అలవెన్స్, మంచినీళ్ల బిల్లులు ఇచ్చేవారని నేడు ప్రస్తుత సౌకర్యాలని రద్దు చేశారని వారు విమర్శించారు.కేంద్రం లోని మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరచాలని ప్రయత్నిస్తుందని, ప్రతి బడ్జెట్లో నిధులు తగ్గిస్తుందన్నారు. బడ్జెట్లో నిధులు కోత విధించడం అంటే అందరికీ పని కల్పించే బాధ్యతనుండి తప్పుకోవడమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొలత కొలతలతో సంబంధం లేకుండా చట్ట ప్రకారం రూ. 272 చెల్లించాలని, రోజు కూలి రూ.600కు పెంచాలని, రెండుసార్లు ఫోటోలు అప్లోడ్ విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, మండల ఉపాధ్యక్షులు పాండాల మైసయ్య గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ భాగ్య, ఉపాధి హామీ కూలీలు టి. బాలలక్ష్మి, ఏ. కౌనిక , ఎం.సరళ , బి. స్రవంతి, బి. మనమ్మ ఎం. బాలమ్మ ఎం. అంజమ్మ, మౌనిక, సరళ , సుమలత, రాములు, రామచంద్రయ్య, శేఖర్ పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- హైదరాబాద్‌లోని మహా ధర్నాకు తరలిన జర్నలిస్టులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో చేపట్టిన మహా ధర్నాకు జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలివెళ్ళారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని అన్ని మండలాల కేంద్రాల నుండి జర్నలిస్టులు ప్రత్యేక వాహనాల ద్వారా హైదరాబాదుకు తరలి వెళ్లారు. ఈ చలో మహా ధర్నాకు ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు ఖాజా హామీదుద్దీన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు ఆయూబ్, రాష్ట్ర కమిటి సభ్యులు జీ. వెంకన్న, మనోజ్, మహేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తొమ్మిదేళ్లుగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. రేపు మాపు అంటూ కాలయాపన చేస్తుందన్నారు. జర్నలిస్టులకు సొంత ఇండ్లు లేక అద్దె ఇండ్లలో కిరాయిలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్నా కొద్దీ జర్నలిస్టులను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అన్ని నియోజకవర్గాలలో స్థానిక ఎమ్మెల్యేలు చొరవచూపి గ్రామీణ విలేకరులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రాలలో



ప్రభుత్వ భూమిని గుర్తించి పంపిణీకి సిద్ధం చేయాలని, దాని కోసం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ఇండ్ల స్థలాలు సాధించేంతవరకు ఉద్యమాలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ అధ్యక్ష కార్యదర్శులు మంద సైదులు, జయరాజు, జర్నలిస్టులు నరేందర్‌రెడ్డి, రాచకొండ రమేష్, నాగరాజు, అరుణ్, సతీష్, సైదులు, హరీష్, నరేందర్, కట్టా బాబు, శ్రీను, దయాకర్‌రెడ్డి, నాగభూషణం, నగేష్, ప్రసాద్, మహేష్, నాగయ్య, సైదులు, శేఖర్, పార్థు, పుల్లారెడ్డి, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

## గురవయ్య వర్ధంతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



గురవయ్య రెండవ వర్ధంతి గురువారం నిర్వహించారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మండల నాయకులు రవినాయక్, పేలపోలు శ్రీనివాస్ మాట్లాడారు. గుర్వయ్య త్యాగాలు మరువలేనివని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, నాగయ్య, లింగయ్య, సైదయ్య, మోటేసాబ్, రవి, సత్యనారాయణర, యాదగిరి, శివ, రవి, అంజి, తదితరులు పాల్గొన్నారు.

## 21న ప్రవేశపరీక్ష

**నల్లగొండ కలెక్టరేట్ :** తెలంగాణ స్టేట్ షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో టీఎస్‌పీఎస్‌సీ గ్రూప్స్, ఆర్ఆర్‌బీ, బ్యాంకింగ్, ఎస్ఎస్‌సీ నిర్వహించే పరీక్షలకు ఉచిత శిక్షణకు ఫౌండేషన్ కోర్సు- 1 బ్యాచ్ - 2023 ఎంపికకు ఈ నెల 21న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ పడిదల నవీన్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకున్న నల్లగొండ, యాదాద్రి జిల్లాల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అభ్యర్థులను ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష ఆదివారం ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు శ్రీ చైతన్య హై స్కూల్, డీవీకే రోడ్డు, నల్లగొండలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్లను ఈ నెల 17 నుంచి www.tsstudycircle.co.in వెబ్ సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 8465035932, 9603167257, 9010895239 లను సంప్రదించాలని తెలిపారు.

## మహిళలను ప్రజాఉద్యమాల్లో ముందుంచుతాం

- ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బత్తుల హైమావతి

నవతెలంగాణ-నల్లగొండ



సమాజంలో అసమానతలకు, వివక్షతకు, హింసకు, దాడులు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మహిళలను చైతన్యవంతం చేస్తూ ప్రజా ఉద్యమాలలో ముందుంచుతామని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బత్తుల హైమావతి పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో రెండవ రోజు యూటీఎఫ్ భవనంలో జరుగుతున్న ఐద్వా జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులలో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలను రెండవ పౌరురాలుగా చూస్తున్నారని, ప్రతిరోజు ఏదో ఒక మూల మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని, దీనికి ప్రభుత్వాలే బాధ్యత వహించాలన్నారు. మహిళలు రోజురోజుకీ అనారోగ్యం పాలవుతూ సరిగా పోషక ఆహారం తినలేని పరిస్థితిలోకి నెట్టబడుతున్నారని, దీనంతటికీ ప్రధాన కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న విధానాలేనని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వలన ధరలు పెరిగిపోయాయని, పెరిగిన ధరలతో సామాన్య మహిళలు సతమతమవుతున్నారని చెప్పారు. నేడు ఐద్వా ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తున్నామని, ఉపాధి, ఇండ్లు, ఇళ్ల స్థలాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ఉధృతంగా మహిళా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతామన్నారు. విద్యా, వైద్యం, ఉపాధి సమస్యలపై రాజీలేని పోరాటాలు ఐద్వా ఆధ్వర్యంలో చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు పోలేపోయిన వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్టా సరోజ, జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, సహాయ కార్యదర్శి భూతం అరుణ కుమారి, చనపోయిన నాగమణి, కారంపూడి ధనలక్ష్మి, ఊర్మిళ, కైక బౌరోజు, ఇందిరా, సుల్తానా, మంజుల, వరుణ, ముక్కా పద్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టులకు కంచుకోట కల్వకుంట్ల...

- దున్నేవానిది భూమి, గిసే వాడిదే తాడు అనే నినాదంతో సాగిన పోరు..
- ఆరుసార్లు సర్పంచ్ స్థానం ఎర్రజెండాకి పట్టం కట్టిన గ్రామస్తులు
- మచ్చలేని నాయకుడు బొందు నరసింహ..
- 20 న స్మారక భవనం ప్రారంభం

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు మండలంలోని కల్వకుంట్ల గ్రామం కమ్యూనిస్టులకు కంచుకోటగా పేరుగాంచిన గ్రామం. ఆ గ్రామంలో పేద ప్రజలు సబ్బండ వర్గాలు దొరల పెత్తందారుల వ్యవస్థలో నగిలిపోతున్న సమయంలో 1963 సంవత్సరంలో ఆ గ్రామంలో సీపీఐ(ఎం) స్థాపించి 1967లో ఆ పార్టీని మరింత బలోపేతం చేసి పటేల్ పట్వారి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలను సైతం, జెలు జీవితాలను లెక్కచేయకుండా దున్నే వాడిది భూమి గిసే వాడికే తాడు అనే నినాదంతో పోరాటాలను నిర్వహించారు. ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు భూ పంపిణీ చేయడంతోపాటు గీత కార్మికులకు అండగా నిలిచి గ్రామాలలో దోపిడి వ్యవస్థను తరిమికొట్టి పేదలకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ఎర్రజెండా అండగా ఉంటుందని నిరూపించుకొని 1977లో పుచ్చలపల్లి సుందరయ్య సారథ్యంలో కల్వకుంట్ల గ్రామం నూతన గ్రామపంచాయతీగా ఏర్పడింది. గ్రామపంచాయతీ ఏర్పడిన నాటి నుండి ఆరుసార్లు సర్పంచుగా సీపీఐ(ఎం) అభ్యర్థులు గెలుపొంది ఆ గ్రామానికి రహదారులు, మౌలిక వసతులను ఆ గ్రామ ప్రజలకు అందజేశారు. నాటి నుండి నేటి వరకు అదే స్ఫూర్తితో సీపీఐ(ఎం) ఎప్పుడు పోటీ చేసిన ఆ గ్రామస్తులు పార్టీ మీద నమ్మకంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే పార్టీ అభ్యర్థులకె ఆ గ్రామస్తులు పట్టం కడుతున్నారు. ఆ గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం కృషిచేసి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసమే వారి జీవితాన్ని అంకితం చేసిన ఎంతోమంది ఎర్రజెండా ఒడిలో ఒదిగి అమరులయ్యారు. అమరుల స్ఫూర్తితోనే నేటి యువత కూడా ఆ గ్రామం కోసం కృషిచేసిన అమరుల ఆశయాలను, వారి సిద్ధాంతాల అడుగుజాడల్లోనే నడుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. ఆ గ్రామానికి వెళ్లే దారిలో ఆ గ్రామం కోసం కృషిచేసిన అమరుల స్తూపాలే దర్శనమిస్తాయి, ఆనాటి అమరులను స్మరించుకుంటూ ఆ గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఆ గ్రామ మాజీ సర్పంచ్ బొందు పెద్ద నరసింహ అమరవీరుల స్మారక భవనంను ఈనెల 20న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రారంభించనున్నారు.

**ఆరుసార్లు సర్పంచ్ స్థానం ఎర్రజెండాకే పట్టం కట్టిన గ్రామస్తులు..**

1967 లో నూతన గ్రామపంచాయతీగా ఏర్పడిన కల్వకుంట్ల గ్రామం లో ఎనిమిదిసార్లు సర్పంచ్ ఎన్నికలు జరిగితే ఆరుసార్లు సీపీఐ(ఎం) బలపరిచిన అభ్యర్థులకు ఆ గ్రామంలోని ప్రజలు పట్టం కట్టారు. బొందు రాములు ఏకతాటిగా రెండుసార్లు సర్పంచ్‌గా గెలుపొందగా బొందు పెద్ద నరసింహ ఒకసారి అతని సతీమణికి ఒకసారి సర్పంచిగా పట్టం కట్టారు. సింగపంగా గౌరయ్యకు ఒకసారి 2018 సంవత్సరంలో జరిగిన సర్పంచ్ ఎన్నికలలో పగిళ్ల బిక్షమయ్య ను సర్పంచిగా ఆ గ్రామ ప్రజలు గెలిపించుకున్నారు.

**మచ్చలేని నాయకుడు బొందు నరసింహ..**

భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం తాగిన పోరాట సమరంలో కల్వకుంట్ల గ్రామంలో నుండి తనదైన ముద్ర వేసుకున్న మాజీ సర్పంచ్ బొందు పెద్ద నరసింహ ఒకసారి తమ సతీమణి ఒక్కసారి రెండు సార్లు సర్పంచిగా గెలుపొంది. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు కృషిచేసి ప్రజల హృదయాలలో మచ్చలేని నాయకుడిగా గుర్తింపు పొందాడు. గత సంవత్సరం క్రితం అనారోగ్యంతో మృతిచెందగా ఆ గ్రామంలోని ప్రజలందరూ తను చేసిన పోరాటాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం కృషి చేసేందుకు యువత అడుగులు వేస్తున్నారు. బొందు నరసింహ కల్వకుంట్ల గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక అవస్థలు పడుతున్న గ్రామ ప్రజలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేసేందుకు తను కృషి చేశాడు. గ్రామంలో నీటి సమస్య తలెత్తనిద్దని లక్ష్యంతో రైతులకు ఉపయోగపడేందుకు చెరువు, కుంటల నిర్మాణంతో రైతులకు నీటి సమస్య తలెత్తకపోవడంతో పాటు మత్స్యకారుల కుటుంబాలకు ఉపాధికి ఉపయోగపడుతున్నాయి. గ్రామంలో వీధులలో వీధి స్తంభాలు, మురికి కాలువల నిర్మాణంతో పాటు సీసీ రోడ్ల నిర్మాణం కోసం అహర్నిశలు కృషిచేసి గ్రామంలో తను నీతి నిజాయితీతో పాలన చేసి ప్రజలలో తనదైన గుర్తింపు పొందారు.



## కొలతలతో సంబంధం లేకుండా కూలి చెల్లించాలి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ-నకిరేకల్



ఉపాధి హామీలో పని చేస్తున్న కార్మికులకు చట్ట ప్రకారం కొలతలతో సంబంధం లేకుండా వేతనాలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం శాలిగౌరారం మండలంలోని ఇటుకలపాడు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్షాలు వ్యవసాయ కార్మిక సంఘాలు అనేక సంవత్సరాలు తిండి అయినా పెట్టండి పనైనా చూపండి వలసలు నివారించండి అని పోరాటం చేయడం మూలంగా యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని కమ్యూనిస్టుల ఒత్తిడితో తీసుకొచ్చిందన్నారు. ఈ చట్టాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తీసివేసే ఆలోచనతో క్రమేపి బడ్జెట్‌లో నిధుల కోత విధిస్తూ చేసిన పనులకు నెలలు తరబడి వేతనాలు రాకుండా పోయాయని తెలిపారు. బడ్జెట్లో కోత విధించడం అంటే అందరికీ పని కల్పించే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకోవడమే నన్నారు. పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం మూలంగా ఉపాధి కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. నీరు, నీడ, మెడికల్ కిట్టు లాంటి సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వం నిర్ణయించిన 272 రూపాయలు కొలతలతో సంబంధం లేకుండా ఇవ్వాలని ప్రభుత్వాలను కోరారు. పని చూపించని ఎడల నిరుద్యోగ భృతి ఇవ్వాలని చట్టంలో ఉన్న దాన్ని అమలు చేయాలని, ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు చెల్లించి ప్రమాదంలో చనిపోతే 25 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, చలకాని మల్లయ్య మండల కార్యదర్శి మక్కా బుచ్చి రాములు, గ్రామ అధ్యక్షులు, దేవరకొండ మమత, కార్యదర్శి శీలం యాదగిరి, నాయకులు బొమ్మగాని మంగమ్మ, కన్నం సత్తయ్య, ముక్కిడి ఎల్లమ్మ, పింగాలీ నాగరాజు, అక్కనపల్లి సాయికుమార్, నాగోని సుదర్శన్, గైగుల్లా అవనిజ, బిక్షపతి పాల్గొన్నారు.

## సమ్మెను పరిష్కరించకపోతే ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్




ఐకేపీ వీఓఏల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 32 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నిరవధిక సమ్మెను పరిష్కరించకపోతే కేసీఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి హెచ్చరించారు. తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సీఐటీయూ జిల్లా కార్యాలయం నుండి ఆర్డీఓ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి ఆర్డీవో ఆఫీస్ ముందు భారీ ధర్నా చేశారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన వీరారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో 18 వేల మంది వీవోఏలు 40 లక్షల డ్వాక్రా సంఘాల మహిళలను సామాజికంగా, ఆర్థికంగా ముందుకు తీసుకుపోవడంలో ఐకేపీ వీఓఏలు గొప్ప పాత్ర నిర్వహిస్తున్నారన్నారు. వీఓఏలు మండుటెండల్లో తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా గత 32 రోజులుగా సమ్మె చేస్తున్న కనీస కనికరం లేకుండా ప్రభుత్వం దున్నపోతు మీద వాన పడ్డ చందంగా వ్యవహరించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. కార్మికులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలు బతికి బట్ట కట్టలేదని తెలిపారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఐకేపీ వీఓఏలు అడుగుతున్న డిమాండ్లేవి గొంతెమ్మ కోరికలు కాదని కనీస వేతనం రూ.26 వేలు, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తింపు, అర్హత గల వారిని సీసీలుగా నియమించుట, గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా ఇవి ఏవి ప్రభుత్వానికి అమలు చేయడానికి అలవికానివి కూడా కాదని అయినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం సమ్మె పట్ల కాలయాపన ఇలాగే కొనసాగితే ఈనెల 22న కలెక్టరేట్ ముట్టడి చేస్తామని, అప్పటికి దిగి రాకపోతే 29న సెర్ప్ సీఈఓ ముట్టడి ఆ తర్వాత సమ్మె మరింత సమరశీలంగా మారుతుందని హెచ్చరించారు. ఆడబిడ్డలు తమ తోటి ఉద్యోగులు హక్కుల కోసం పోరాడుతుంటే సీసీలు, ఏపీఎంలు వారి పట్ల కక్షపూరితంగా వ్యవరించడం సరైనది కాదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్, జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, భీమగాని గణేష్, అద్దంకి నరసింహ, సంఘం జిల్లా నాయకులు ఎం. అహల్య, వై.కోటిరెడ్డి, ఎం.మంగమ్మ, జె.లలిత, సుమీల, రేణుక, నాగమణి, సులోచన, లక్ష్మి, జీ.సువర్ణ, భద్రయ్య, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ :** వీఓఏ ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబికార్ మల్లేష్ అన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ గురువారం మిర్యాలగూడలో ర్యాలీ చేపట్టి ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు డా. మల్లు గౌతమ్ రెడ్డి, తిరుపతి రామ్మూర్తి, కప్పల లక్ష్మీ సత్యనారాయణ రావు, రామారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**దేవరకొండ :** ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 32వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బిజిలి లింగయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు బుడిగ వెంకటేష్, ముదిగొండ రామదాస్, శరత్ , సైదా బేగం, జంగయ్య, లింగయ్య, పరహాన, నిర్మల, చంద్రకళ, నగేష్, మంజుల, శ్రీదేవి, వెంకటేష్, బద్య, వెంకన్న వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కోనుగోలు చేయాలని రైతుల ధర్నా

నవతెలంగాణ-పెద్దవూర



రోజుల తరబడి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ఆగ్రహించిన రైతులు మండలంలోని పోతునూరు స్టేజి హైదరాబాద్ నాగార్జున సాగర్ జాతీయ రహదారిపై గురువారం రైతులు ధర్నా నిర్వహించారు. విక్రయం కోసం ధాన్యాన్ని ఆరుబయట కుప్పలుగా పోస్తే రోజులు గడుస్తున్నా కొనుగోలు చేయడం లేదని ఆందోళనకు దిగారు. పోతునూరు, పులిచర్ల గ్రామ రైతులు పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. సుమారు గంటన్నారపాటు రోడ్డుపై బైఠాయించారు. ఎటు రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు తహసీల్దార్ సైదులుగౌడ్ అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడారు. అయినప్పటికీ ధర్నా విరమించలేదు. ఈ సందర్భంగా రైతులు 20 రోజులుగా మండు టెండలో పడిగాపులు కాస్తున్నా దాన్యం కొనుగోలు చేయడం లేదని తెలిపారు. ఎన్నాళ్లు ఇంకా ఎన్నాళ్లు ఎదురు చూడాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న రైతులతో తహశీల్దార్ గోనె సంచుల కొరత, లారీల కొరత కారణంగా కొనుగోళ్లు చేపట్టలేదని రెండు రోజుల్లో దాన్యం కొనుగోలు చేసేలా ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని చెప్పడం తోఆందోళన విరమించారు.

## గ్రామాలభివృద్ధే లక్ష్యం

నవతెలంగాణ-మిర్యాలగూడ

గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలో రూ.45లక్షల రూపాయలతో నిర్మిస్తున్న పక్క కాల్వల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పట్టణాలకు ధీటుగా గ్రామీణ ప్రాంతాలలో సిసి రోడ్లు, డ్రైయినేజీ కాల్వలు నిర్మాణం పట్టణ ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్బీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గణేష్, జెఈ రాంబాబు, పీఏసీఎస్ పాదురి సంజీవరెడ్డి, వేణుగోపాల్, సర్పంచ్ దుండిగాల యాదమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ సుధాకర్, వీరేశం, వెన్నెల, వెంకటరెడ్డి, అంజయ్య నాగేందర్, ఆంజనేయులు, గ్రామ కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలపై చర్యలేవి..?

- వెంటనే విచారణ చేపట్టాలి
- ఎల్ హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సక్కునాయక్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లాలోని గిరిజన సంక్షేమశాఖ అవినీతికి అడ్డగా మారిందని, సంక్షేమ శాఖలో జరిగిన, జరుగుతున్న.. అక్రమాలపై అధికారులు నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ సక్రునాయక్ అన్నారు. గిరిజన సంక్షేమ శాఖలో జరుగుతున్న అక్రమాలపై గత నెల 28వ తేదీన నవతెలంగాణ పత్రికలో వచ్చిన కథనం తదనంతరం ఇతర పేపర్లలో వచ్చిన కథనాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అందుకు కారణమైన అధికారులు, ఉద్యోగులను సస్పెండ్ చేయాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేసిన అనంతరం గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ హైదరాబాద్‌కు రిజిస్టర్ పోస్టులో ఫిర్యాదు చేసి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం నిరుపేద గిరిజనులు, విద్యార్థుల కోసం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ఉంటే ఆ శాఖలో పనిచేసే అధికారులు, అనధికారులు, ఉద్యోగులు అక్రమంగా ఉద్యోగాలను భర్తీ చేశారని, సంక్షేమ పథకాలను పక్కనే పట్టిస్తున్నారని పేర్కొన్నారు. కమిషన్లకు అలవాటు పడ్డ కొంతమంది సిబ్బంది ప్రభుత్వ పథకాలను పక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. అవినీతిపై విచారణ జరపాలని గత ఆరు నెలల క్రితమే గిరిజన సంక్షేమశాఖ కమిషనర్‌ను విజిలెన్స్ శాఖ ఆదేశిస్తే విచారణ చేయలేదన్నారు. నవతెలంగాణలో కథనం రావడంతో ఆ మరుసటిరోజు ఉదయాన్నే జిల్లాకు వచ్చిన డిప్యూటీ డైరెక్టర్ నేటికీ విచారణను పూర్తి చేయలేదని తెలిపారు. అక్రమాలకు పాల్పడిన అధికారులు, ఉద్యోగులను వదిలేసి కింది స్థాయి సిబ్బందిని వేధింపులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. విషయంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, వారిని వీధుల నుండి వెంటనే తొలగించి రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు అందించే సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## క్రీడా పోటీలను విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలి

- ప్రోటోకాల్ ప్రకారం అతిథులను ఆహ్వానించాలి
- పోలీసు బందోబస్తు తప్పనిసరి
- అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఈ నెల 22 నుండి 24 వరకు నిర్వహించనున్న సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తా తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తన ఛాంబర్‌లో జిల్లా కమిటీ సభ్యులైన అధికారులతో సీఎం కప్ పోటీల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 15 నుండి 17 వరకు మండల స్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్స్, కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ పురుషులు, మహిళకు నిర్వహించిన పోటీల్లో, ఫుట్ బాల్ పురుషులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని, అదే విధంగా బ్యాడ్మింటన్,బాస్కెట్ బాల్ ,హ్యాండ్ బాల్,స్విమ్మింగ్ పురుషులు, మహిళలకు,బాక్సింగ్,రెజ్లింగ్ పురుషులకు జిల్లా స్థాయి పోటీలు నల్గొండ మేకల అభినవ్ స్టేడియం, ఇండోర్ స్టేడియంలలో నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. క్రీడా పోటీలు జరిగే చోట గ్రౌండ్ లెవెలింగ్, పారిశుధ్యం, త్రాగు నీరు, వేదిక, సౌండ్, టాయిలెట్‌లు, టెంట్, ప్రోటోకాల్ ఇతర ఏర్పాట్లు మున్సిపల్ కమిషనర్ చేయాలని ఆదేశించారు. క్రీడాకారులకు వసతి హాస్టల్స్ బస చేయుటకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. క్రీడా పోటీలు జరిగే చోట 108 వాహనం, ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు, వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. క్రీడా పోటీల నిర్వాహణకు ముందుకు వచ్చే స్పాన్సర్స్‌ను గుర్తించి నిధులు అవసరమైన మేరకు జిల్లా కమిటీ చైర్మెన్ అనుమతితో ఖర్చు చేయాలని అన్నారు. క్రీడాకారులకు సర్టిఫికేట్‌లు ప్రింట్ చేయాలని, ప్రోటోకాల్ ప్రకారం అతిథులను ఆహ్వానించాలన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం, సాయంత్రం మాత్రమే నిర్వహించాలని సూచించారు. క్రీడా పోటీలకు పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేయాలని అదనపు ఎస్పీని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కేఆర్‌కే. ప్రసాద రావు, జెడ్పీ సీఈఓ. ప్రేమ్ కరణ్‌రెడ్డి, డిఈఓ బిక్షపతి, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండల్‌రావు, పరిశ్రమలశాఖ ఏడీ గణేష్, డీపీఆర్ఓ శ్రీనివాస్, జిల్లా యువజన, క్రీడల అధికారి మక్బూల్ అహ్మద్, అసిస్టెంట్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రతి జీపీలో 200 మందికి పనులు కల్పించాలి**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి జీపీలో సరాసరి 200 మంది కూలీలకు పనులు కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి డివిజనల్ పంచాయతీ అధికారులు, ఏపీడీలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఉపాధి హామీ, నర్సరీలు, క్రీడా ప్రాంగణాలు, తదితర విషయాలు సమీక్షించారు. కూలీలకు సరాసరి వేతనం 272 రూ.లు వచ్చేలా పనులు కల్పించాలన్నారు. నర్సరీలలో మొక్కలు నూరు శాతం జర్మి నేషన్ ఉండాలని, మొక్కలకు వాటర్, షేడ్ నెట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుకు క్రీడా పరికరాలు సరఫరా చేసిన వాటిని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డీపీఓ విష్ణువర్ధన్‌రెడ్డి, డీఆర్‌డీఓ ఏపీడీ శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి లేక కూలీల ఇబ్బందులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని చేసే కూలీలు రోజువారి పని లేక అనేక ఇబ్బందులు గురవుతున్నారని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీల ద్వారా చెరువులో గుంతలు తీపియ్యడం వలన ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. చేసిన పనిని మరల మరల చేసే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. పనులు లేవని అన్ని గ్రూపులకు ఒకటి రెండు పనులు పెట్టి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి అనుసంధానం చేయటం వలన రైతుల మీద కొంత ఆర్థిక భారం తప్పే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అధికారులు అడిగితే కాలువలు పూడికలు తీసేది మా పరిధిలో లేదు ఇది జిల్లా స్థాయిలో ఉందని అధికారులు చెబుతున్నారని తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలన చేసి ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయనికి అనుసంధానం చేసి రైతులని ఆదుకోవాలని కోరారు.

## అడ్మిషన్లకు దరఖాస్తులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఐటీఐ మొదటి విడత అడ్మిషన్లకు దరఖాస్తుల కోసం నోటిఫికేషన్ జారీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం.గోపాల్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 17 నుండి జూన్ 10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లను ఆన్‌లైన్‌లో స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. iti. telangana. gov. in వెబ్‌సైట్‌లో మొబైల్ నెంబర్‌తో రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు.

## విజయవంతంగా టీఎస్ ఎడ్ సెట్ ప్రవేశ పరీక్ష

- పారదర్శకంగా మూడు విడతల్లో...
- నల్లగొండలో పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి.

ఎంజియూ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి/ నల్లగొండ కలెక్టరేట్



తెలంగాణ వ్యాప్తంగా రెండేళ్ల బీఈడీ కోర్సులో ప్రవేశానికి నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన టీఎస్ ఎడ్ సెట్ -2023 ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎడ్ సెట్ ప్రవేశ పరీక్షను మూడు విడుతలుగా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా విజయవంతంగా నిర్వహించినట్లు తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మెన్ లింబాద్రి, సెట్ చైర్మెన్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ ఆచార్య గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. తొలుత మహాత్మా గాంధీ యూనివర్సిటీలో సమావేశమైన అధికారులు సెట్ నిర్వహణ ఏర్పాట్లను పరిశీలన చేసి ప్రశ్నాపత్రాల కోడ్‌లను విడుదల చేశారు. అనంతరం నల్లగొండలోని ఎస్పీఆర్ పాఠశాల ఆవరణలోని డీపీఎంఎస్ ఆన్‌లైన్ పరీక్ష కేంద్రాన్ని ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ లింబాద్రి, టీఎస్ ఎడ్ సెట్ చైర్మన్ ప్రొఫెసర్ సిహెచ్ .గోపాల్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టీ.కృష్ణారావు, ఓఎస్‌డి ప్రొఫెసర్ అల్వాల్ రవి, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ టీఎస్ ఎడ్సెట్ కో కన్వీనర్, ఎన్‌సీటీఈ మెంబర్ ప్రొఫెసర్ శంకర్ తనిఖీ చేశారు. మొత్తం 49 పరీక్షా కేంద్రాల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్షను నిర్వహించారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆవరణలో టిసిఎస్ సహకారంతో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి అన్ని పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్ర ప్రదేశ్ లోని కర్నూలు విజయవాడ పట్టణాల్లో సైతం పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 31,725 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 27,495 మంది అభ్యర్థులు, 86.7శాతం హాజరయ్యారు. 4232 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. మొత్తం మూడు విడతలుగా జరిగిన ప్రవేశ పరీక్షలో ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు జరిగిన పరీక్షలో 85శాతం, రెండో విడత 12:30 నుండి 2:30 వరకు జరగగా 86శాతం, మూడవ విడత 4 గంటల నుండి 6 గంటల వరకు 88శాతం హాజరు నమోదయింది. ప్రశ్నాపత్రాల కోడ్ విడుదల అనంతరం పరిశీలనకు వెళ్లిన ఆచార్య లింబాద్రి ఆన్లైన్ పరీక్ష విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఎడ్ సెట్ చైర్మన్ ఆచార్య గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎడ్ సెట్ రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షను సవాలుగా స్వీకరించి ఎటువంటి పొరపాట్లు దొరలకుండా సమర్ధవంతంగా నిర్వహించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇక ముందు కూడా ఎంజీయూ మరిన్ని బాధ్యతలు తీసుకొని ముందుకు సాగుతుందని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. వారి వెంట టీఎస్ ఎడ్ సెట్ కో కన్వీనర్, ఆచార్య పీ.శంకర్, ప్రత్యేక పరిశీలకులు, డివిఎం కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ వైస్ ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి రామకృష్ణ, డాక్టర్ గంపల మధుకర్, పరీక్షా కేంద్రం చీప్ సూపర్డెంట్ వి. రాఘవేంద్ర తోపాటు మహాత్మా గాంధీ యూనివర్సిటీ. స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ పిఆర్ఓ డాక్టర్ లక్ష్మణ మధు, ప్రోగ్రామర్లు శ్రీనివాస్‌రెడ్డి, సి హెచ్.వెంకటాచారి, ప్రసాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం, మహమ్మద్ ఇబ్రహీం, టీఎస్ ఎడ్ సెట్ అధికారులు ఉన్నారు.

## శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ-హుజూర్‌నగర్**

క్రీడాకారులు వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని నల్లగొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, రాష్ట్ర కబడ్డీ డిసిప్లినరీ కమిటీ చైర్మెన్ భూలోకరావు అన్నారు. పట్టణంలోని వీవీఎం పాఠశాలలో శాంతిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వాలీబాల్ గోల్డ్ మెడలిస్ట్ చందా సుధాకర్‌రెడ్డి పర్యవేక్షణలో మంచి నైపుణ్యాలను నేర్చుకుని రాష్ట్ర నేషనల్ స్థాయికి విద్యార్థులు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో చందా సుధాకర్‌రెడ్డి, పీడీ నాగమణి, పీఈటీలు ప్రదీప్, బ్రహ్మరెడ్డి, శ్రీకాంత్, రామకృష్ణ , శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ కళాశాలలో అడ్మిషన్లకు ఆహ్వానం

**నవతెలంగాణ- ఆత్మకూరు ఎస్**

ఆత్మకూరు మండల కేంద్రంలోని మోడల్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం కోసం విద్యార్థులు దరఖాస్తు తీసుకోవాలని ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరేందుకు గ్రూపునకు 40 మంది చొప్పున ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులకు గాను దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు www.tsmodalschools.com సైట్ ద్వారా కానీ నేరుగా కళాశాల కు వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చని వారు తెలిపారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వాడవాడలా ఎర్రజెండాను ఎగరవేద్దాం...

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

**నవతెలంగాణ-కోదాడరూరల్**



ఈనెల 19వ తేదీన దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా వాడవాడలా ఎర్రజెండాను ఎగురవేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో పట్టణ కార్యదర్శి ముత్యాలు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతులు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రోజురోజుకు ప్రజలపైన అనేక భారాలు మోపుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుందని విమర్శించారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) ముందంజలో ఉంటుందని చెప్పారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారని, రాబోవు రోజుల్లో మతతత్వ బీజేపీని ఈ దేశంలో లేకుండా చేయాలని వామపక్ష పార్టీలు పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. స్థానిక సమస్యల పైన రోజువారి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరావు, బుర్రి శ్రీరాములు, జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య, జై.నరసింహరావు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్, పట్టణ కమిటీ సభ్యులు వీ. నారాయణ, దాసరి శ్రీనివాస్, కుక్కడప్పు నళిని, నారదాసు శ్రీనివాస్, వెలది పద్మావతి, ఆర్.సూర్యానారాయణ, అలసగాని బ్రహ్మయ్య, సురభి లక్ష్మి, నక్క గోపి, గంట నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేయాలని రైతుల ఆందోళన

**నవతెలంగాణ- చివ్వేంల**



మండల కేంద్రంలోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద గురువారం రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం తరుగు రూపంలో సుమారు క్వింటాకు 5కేజీ లు కొత పెట్టారని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు చేసిన తరువాత ఇచ్చిన్న బిల్లు కంటే డబ్బులు తక్కువగా పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు నష్ట పోకుండా అవకతవకలకు పాల్పడుతున్న పీఏసీఎస్ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన సహించేది లేదని అవకతవకలు జరిగితే తన దృష్టికి తీసుకురావాలని పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుదీర్ రావు రైతులను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చివ్వేంల మండల కేంద్రంలోని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలకు అక్రమాలకు అవకాశం లేదని, చివ్వేంల పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం నుండి 58 లారీల ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. మిల్లర్లు కటింగ్ పెట్టడంతో 5 లారీలలో ధాన్యం వేసిన రైతులకు ధాన్యం లో తరుగు తీయడం జరిగింది. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని తెలిపారు . ఉద్యోగులు, సిబ్బంది ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని, అవినీతికి పాల్పడినట్లు ఆధారాలుంటే తన దృష్టికి తీసుకురావాలని ఆరోపణలు నిజమైతే వారిని వెంటనే సస్పెండ్ చేయిస్తానని తెలిపారు. మిల్లర్లు తరుగు తీసిన దానికి పీఏసీఎస్ సిబ్బందిపై ఆరోపణలు చేయడం తగదన్నారు.ఈ కార్యక్రమంలో సుమారు 30మంది రైతులు పాల్గొన్నారు.

# బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

- ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

**నవతెలంగాణ- సూర్యాపేట**



బ్రిజ్ భూషణ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకన బోయిన సైదమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధనియాకుల శ్రీకాంత్ లు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక నల్లాల బావి సెంటర్ లో బీజేపీ ఎంపీ రేజర్ల సంఘం అధ్యక్షులు బ్రిజ్ భూషణ్ ను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత పిలుపులో భాగంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ రెజ్లర్ల ఫెడరేషన్ అధ్యక్షులు బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ ను తక్షణమే తొలగించి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ అండతో బ్రిజ్ భూషణ్ పేట్రేగి పోతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యం పేరుతో ప్రధాని మోడీ నియంతత్వాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. రెజ్లర్లు చేస్తున్న పోరాటం దేశ ప్రతిష్ఠకు ప్రజాస్వామ్య మనుగడకు సంబంధించిన పోరాటమని అన్నారు. దేశానికి గోల్డ్ మెడల్ తీసుకు వచ్చిన రెజ్లర్ లను రోడ్డున పడేసిన బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ ను అరెస్టు చేసేంత వరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దేశ వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్గూరి గోవింద్, జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి, సీఐటీయూ జిల్లా నాయకులు వల్లపు దాసు సాయికుమార్ ,మామిడి సుందరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చిన్నపంగా నరసయ్య, బచ్చల కూర రామ్ చరణ్ ,పాముల సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

- వృకాస జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు

**నవతెలంగాణ-గరిడేపల్లి**



జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం కింద పనిచేసే కూలీలకు గత సంవత్సరం చేసిన పని వేతనాలు నేటికి విడుదల కాలేదని, పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అన్నారు. గురువారం మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామంలో ఉపాధిహామీ పని ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలను ఉద్దేశించి మాట్లాడారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా తీవ్రమైన ఎండలో కూలీలు కష్టపడి పని చేస్తున్నప్పటికీ వేతనాలు అందకపోవటం బాధాకరమన్నారు. వేతనాలు సకాలం అందించడంలో సౌకర్యాల అమలు జరపటంలో యంత్రాంగం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇకకైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోని ఉపాధి హామీ పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పట్టాన్ మెహబూబ్ అలి, జిల్లా కమిటీ సభ్యులు దోసపాటి భిక్షం, నాగమ్మ, వెంకటమ్మ, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ సోషల్ డ్రైవ్

**నవతెలంగాణ- మోతే**

ఈనెల 15 నుండి 23 తారీకు వరకు గ్రామాలలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు ఈ సందర్భంగా మండల పరిధిలోని లాల్ తండ గ్రామానికి చెందిన సర్పంచి బానోతు ఉమా వెంకన్న గురువారం గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ వీధులలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించి వీధులలో మెరుగులు దిద్దారు శానిటేషన్ నిర్వహించడం వలన దోమలు ఈగలు వృద్ధి చెందకుండ ఉంటాయన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరం

**నవ తెలంగాణ-సూర్యాపేట**

వేసవి శిక్షణ తరగతులలో భాగంగా ఇండియన్ డెంటల్ అసోసియేషన్ సూర్యాపేట శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గల బాలభవన్ లో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దాదాపు 350 మంది బాలబాలికలకు దంత వైద్య పరీక్షలు నిర్వహించి పేస్టులు, బ్రష్లు లను ఉచితంగా నిర్వాహకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా దంత వైద్య నిపుణుల అధ్యక్షులు డాక్టర్ తోట కిరణ్ మాట్లాడుతూ చిన్న వయసులోనే తగు జాగ్రత్తలు పాటించి ఆహారపు అలవాట్లలో మార్పు తీసుకువస్తే దంత సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో దంత వైద్యులు మహేష్, దినేష్, అలేఖ్య,బాల భవన్ సూపరింటెంట్ బండి రాధ కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ బకాయిలు సకాలంలో చెల్లించాలి

**నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్**

సీఎంఆర్ బకాయలు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా రైస్ మిల్లు యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ 2021-22 సీజన్లో సీఎంఆర్ బకాయిలు ఉన్న మిల్లర్లు గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు 32,045 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని గడువులోగా డెలివరీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ధాన్యం దిగుమతులలో కూడా ఆలస్యం లేకుండా మిల్లులకు వచ్చిన వెంటనే ధాన్యం దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రెవెన్యూ ఎస్ మోహన్ రావు,డిఎస్పి నాగభూషణం, డి ఎం సివిల్ సప్లై బి. రాంపతి, డీఎస్ఓ పుల్లయ్య, రైస్ మిల్లుల యజమానులు అసోసియేషన్ సభ్యులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


## ఆడపిల్లలపైచిన్నచూపు వద్దు

**నవతెలంగాణ- ఆత్మకూర్ ఎస్**

ఆడపిల్లలపై చిన్న చూపు వద్దే వద్దు అని ఎంవిఎఫ్ ఆర్గనైజర్ నాయిని సైదులు అన్నారు. గురువారం మండలపరిధిలోని ఏనుబాముల గ్రామంలో కిషోర బాలికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలను చిన్నచూపు చూడవద్దని, పిల్లలని చూచుటలో తల్లిదండ్రుల్లో మార్పు రావాలన్నారు. మహిళలు రాజకీయంగా ఎదగాలని, రాష్ట్రంలో దేశంలో చట్టసభలలో 50 శాతం మహిళలు ఉండాలన్నారు. ఈ మార్పు కోసం ప్రతి ఒక్కరు ప్రయత్నించాలనికోరారు. ఈ కార్యక్రమంలో జన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తగుళ్ళ జనార్దన్ స్కూల్ చైర్మెన్ యాదమ్మ, కిశోర బాలికలు స్పందన, ముదిగొండ వర్షిత, సుద్దాల సాయి సుధా, గంపల అక్షిత, పావని, రిషిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన....శునకం..!

**నవతెలంగాణ-కోదాడరూరల్**



మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ శివారులో కూచిపూడి తోగ్రరయి సబ్ స్టేషన్ వెళ్లే రహదారిపై సునకం అడ్డు రావడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కూచిపూడి గ్రామానికి చెందిన మిర్యాల గోవిందస్వామి(50) మునగాల మండలంలో కరెంట్ లైన్ ఇన్స్‌పెక్టర్‌గా ఉద్యోగం చేస్తూ ఉన్నాడు. గురువారం ద్విచక్ర వాహనంపై ఉద్యోగం నిమిత్తం బయలు దేరాడు. ఈ క్రమంలో కూచిపూడి, తొగర్రాయ్ గ్రామాల మధ్య సబ్ స్టేషన్ వద్ద రహదారిపై కుక్క అడ్డుగా రావడంతో గోవింద స్వామి సడన్ బ్రేక్ వేశాడు. దీనితో ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడిపోయింది. ఈ ఘటనలో గోవింద స్వామి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. గుర్తించిన స్థానికులు క్షతగాత్రున్ని కోదాడ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం ఖమ్మం వైద్యశాలకు తరలించగా అక్కడ మృతి చెందాడు. శవ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడి కుమారుడు నాగారాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై సాయి ప్రశాంత్ తెలిపారు.

## కాపుగల్లులో విషజ్వరాలు...

- ప్రతి ఇంట్లో ముగ్గురు బాధితులు
- జ్వరం తగ్గినా పది రోజులపాటు అవే లక్షణాలు

**నవతెలంగాణ-కోదాడరూరల్**

మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో విషజ్వరాలు అవహించాయి. గత వారం రోజులుగా గ్రామంలోని, ముఖ్యంగా ఎస్సీ కాలని ప్రజలు విష జ్వరాల భారిన పడ్డారు. ప్రతి ఇంట్లో ముగ్గురు జ్వర పీడితులు ఉన్నారు. వీరందరిలో వేర్వేరు లక్షణాలతో ఇబ్బందులు పడుతున్నారు. రక్త పరీక్షల్లో రిపోర్ట్‌లు నార్మల్‌గా వస్తున్నాయని అంటున్నారు. కాలని వాసులు అంతుచిక్కని ఈ విషజ్వరాలు వలన ఏమి జరుగుతుందో అర్థం కావడం లేదని భయపడుతున్నారు. ఇంత జరుగుతున్న గ్రామంలో ప్రభుత్వ ఆస్పత్రి ఉన్నా వైద్య సిబ్బంది పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైద్యం కోసం రోగులు ప్రయివేటు ఆస్పత్రులకు వెళ్తున్నారు. కొందరు ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్నారు. ఇదేవిధంగా గత కొన్ని సంవత్సరాల క్రితం కాపుగల్లు గ్రామం జ్వరాల బారినపడి అనేక మంది గ్రామస్తులు ఇబ్బందులు పడ్డారు. మరలా అదే తంతు కొనసాగడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## లింగయ్య మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటు

**నవతెలంగాణ-చిలుకూరు**



మైలార్శెట్టి లింగయ్య మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగర్జునరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఆచర్లగూడెం గ్రామానికి చెందిన వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మైలార్శెట్టి లింగయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మైలార్ సెట్ లింగయ్య సీపీఐ(ఎం) ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని, అటువంటి వ్యక్తి మృతి పార్టీకి కార్యకర్తలకు తీరని లోటన్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కొలిశెట్టి యాదగిరిరావు, బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జే. నరసింహారావు, నారసాని వెంకటేశ్వర్లు, ఎగ్గడి లింగయ్య, మాజీ ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రాల స్థల పరిశీలన

**నవతెలంగాణ-కోదాడరూరల్**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కాపుగల్లు పరిధిలో నూతనంగా నిర్మాణం కానున్న ఆరోగ్య ఉప కేంద్రాలకు కేటాయించబడిన స్థలాన్ని అధికారులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాపుగల్లులో ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణ కమిటీ సభ్యులకు సమావేశం ఏర్పాటు చేశారు. కలెక్టర్ సూచనల మేరకు ప్రత్యేక అధికారిగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి హాజరయ్యారు. అనంతరం జిల్లా అసంక్రమిత వ్యాధుల అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ మండల పరిధిలోని తొగర్రాయి గ్రామం, గుడిబండ గ్రామాలలో ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణం కొరకు ఇచ్చిన స్థలాన్ని కమిటీ ఆధ్వర్యంలో పరిశీలిస్తున్నామని, జిల్లా కలెక్టర్‌కి నివేదిక ఇచ్చిన అనంతరం వాటి నిర్మాణాలకు ఆదేశాలు జారీ అవుతాయన్నారు. మూడు నెలల్లోపు నిర్మాణాలు పూర్తయ్యే విధంగా టిఎస్ ఎంఐడిసి అధికారులు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో తీర్మానాలు ఇచ్చిన ప్రదేశంలో పక్కా భవనాల నిర్మాణానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తామని అన్నారు.ఈ సమావేశంలో ఎంపీడీవో విజయశ్రీ, ఎమ్మార్వో శ్రీనివాస శర్మ , ఏఈ రాము , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ధర్మ తేజ , డాక్టర్ సుష్మ సంబంధిత తొగర్రాయి, గుడిబండ గ్రామాల సర్పంచులు ఇతర ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డుని మంజూరు చేయాలి

**నవతెలంగాణ-గరిడేపల్లి**

మండలంలోని కల్మలచేరువు గ్రామపంచాయతీ పరిధిలోని చెవ్వారిగూడెంకు తక్షణమే తార్ రోడ్‌ను మంజూరు చెయ్యాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం గ్రామస్థులతో కలిసి రోడ్డును పరిశీలించి మాట్లాడారు. బంగారు తెలంగాణ అని జబ్బల చరుచుకుంటున్న ఈ ప్రభుత్వం కనీస వసతులు తాగునీరు, పక్కా రహదారి సౌకర్యం కల్పించకపోవడంతో చాలా దయానియమైన స్థితిలో ఉందని అన్నారు. సుమారు నాలుగు మండలాలని కలుపుతూ వెళ్తున్న రోడ్డును వెంటనే మంజూరు చేయకపోతే గ్రామస్థులతో కలిసి కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర చేయడానికి బిఎస్పీ సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు అమరవరపు వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దపంగ ఉపేందర్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు జీలకర్ర రామస్వామి, కళ్యాణ్ వర్మ, హరీష్ రావు, సతీష్, శ్రీనివాసరెడ్డి, అచ్చిరెడ్డి, చవ్వా లచ్చిరెడ్డి, బ్రహ్మాచారి, పరిపూర్ణ చారి, లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

**నవతెలంగాణ-కోదాడరూరల్**

ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు వెలది పద్మావతి అన్నారు. గురువారం మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో ఉపాధి హామీ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు మాట్లాడుతూ పనికి వెళ్లాలంటే మూడు నాలుగు కిలోమీటర్లు నడవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, పని దిగే సమయానికి విపరీతమైన ఎండ వేడిమికి వడగాలులకు మహిళలు వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు అని, ఎంత పని చేసినా వంద రూపాయలు మాత్రమే పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఓఆర్ఎస్ ప్యాకెట్లు హెల్త్ కిట్లు మంచినీటి సౌకర్యం కల్పించడం లేదని, ఒక్క పూట హాజరు మాత్రమే ఏర్పాటు చేయాలని, మస్టర్ విధానాన్ని తీసుకురావాలని ఆమె దృష్టికి తీసుకుని వెళ్లారు. అనంతరం వెలది పద్మావతి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు పనికి తగిన ప్రతిఫలం అందించాలని, వారికి మంచినీటి సౌకర్యం ఎండ తగలకుండా ఉపశమనానికి టెంటు సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, పనిముట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, మెట్లు, సతీష్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీఐ అడ్మిషన్లు ప్రారంభం

**నవతెలంగాణ-కోదాడరూరల్**

పట్టణంలోని షణ్ముఖ ఐటీఐ కళాశాలలో ఈనెల 18 నుండి జూన్ 10వ తేదీ వరకు అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ మహేష్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఐటీఐ కాలేజీ అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కళాశాలలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మెకానిక్ డీజిల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, పట్టణంలో పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు కళాశాలను సంప్రదించాలని, పూర్తి వివరాల కోసం 8790772916, 9848432916 లను సంప్రదించాలని సూచించారు.

## ఎక్సైజ్ క్రైమ్ కోఆర్డినేషన్ సమావేశం

**నవతెలంగాణ-హుజూర్‌నగర్**

హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో కోదాడ డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన ఎస్ఐలతో పాటు హుజూర్‌నగర్ స్టేషన్ ఎక్సైజ్ సీఐ, ఎస్ఐలతో ఎక్సైజ్ క్రైమ్ కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ స్టేషన్ల వారీగా సారా తయారీదారులను, రవాణా దారులను, బెల్లం, పట్టిక సరఫరాదారులను గుర్తించి బైండోవర్ చేయించాలన్నారు. వీరిపై నిఘా ఉంచి ఎక్సైజ్ శాఖవారితో కలిసి ఉమ్మడిగా దాడులు నిర్వహించాలన్నారు. సారా తయారీదారులకు కిరాణా షాపుల యజమానులు బెల్లం పట్టికలను అమ్మ వద్దని తెలిపారు. సారా తయారీదారుల వల్ల ప్రజల ఆరోగ్యం పాడవడమే కాకుండా ప్రభుత్వ ఆదాయం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు.

## వివాహాలకు ఆర్థిక సాయం

**నవతెలంగాణ-చిట్యాల**

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో కంచర్ల కృష్ణారెడ్డి తన స్వంత నిధులతో గ్రామంలో ఆడ కూతుళ్ళ వివాహాలకు ముప్పై వేల రూపాయల చొప్పున 21 మందికి ఆరు లక్షల ముప్పై వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుంకరి ధనమ్మయాదగిరిగౌడ్, సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ పెద్దబోయిన సత్తయ్యయాదవ్, మాజీ ఎంపీటీసీ ఆవుల నర్సింహా యాదవ్, ఉప సర్పంచ్ ఉయ్యాల లింగయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు ఉయ్యాల నాగరాజుగౌడ్, నాయకులు సుంకరబోయిన నర్సింహాయాదవ్, సుంకరబబోయిన చిన్న నర్సింహా తదితరుల పాల్గొన్నారు.

## తుంగతుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలి

**నవతెలంగాణ -తుంగతుర్తి**

రాబోయే ఎన్నికల్లో తుంగతుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగరవేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ సూచనలతో గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఉప్పుల గట్టయ్యను మండల కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ ఎన్నుకున్నారు..ఈ మేరకు పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మిట్టగడుపుల అనోక్, వెలిశాల శేఖర్ ,పోగుల చంద్రశేఖర్ రెడ్డి, బింగి అనిల్, ఉప్పుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన

**నవతెలంగాణ -తుంగతుర్తి**

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ వేణు అన్నారు. గురువారం మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం పై కళాబృందం చే ఆటపాట మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.ముఖ్యంగా కంటి వెలుగు, హరితహారం, సీజనల్ వ్యాధులు ,పరిసరాల పరిశుభ్రత, నీటి సంరక్షణ తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెన్నెలగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, రాములు, పాక ఉపేందర్ ,పల్లెల లక్ష్మణ్ ,గజ్జి మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, పోతరాజు శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంరక్షణ బాధ్యత తప్పనిసరిగా తీసుకోవాలి

**నవతెలంగాణ -తుంగతుర్తి**

వయో వృద్ధుల సంరక్షణ తీసుకోవాల్సిన బాధ్యత కుమారులపై ఉందని జిల్లా సంక్షేమ అధికారిని జ్యోతి పద్మ సూచించారు. గురువారం తూర్పుగూడెం గ్రామానికి చెందిన గుండగాని రామయ్య బుచ్చమ్మలు తన కుమారులు తమ బాగోగులు చూడటం లేదంటూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామానికి విచ్చేసి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ మేరకు ఆమె మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడినప్పుడే మీ యొక్క పిల్లలు మిమ్మలను కూడా వృద్ధాప్యంలో చక్కగా ఆదరిస్తారని అన్నారు. వయోవృద్ధుల పట్ల ఎవరైనా అమానుషంగా ప్రవర్తించినట్లయితే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.వయో వృద్ధుల పట్ల కుమారులు దయ,జాలి,సహనం ప్రదర్శిస్తూ వారి బాగోవులు చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కుమారులపై ఉందన్నారు. వయోవృద్ధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ మేరకు గ్రామస్తుల సమక్షంలో కుమారులను పిలిపించి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుజ్జ పూలమ్మ తహశీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీవో భీంసింగ్, సీడీపీఓ శ్రీజ, గ్రామస్తులు పాల్గొన్నారు

## గుర్తింపు కార్డులకు దరఖాస్తు ఫారాలు

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**

జిల్లాలోని మత్స్య పారిశ్రామిక, మహిళ మత్స్య, లైసెన్స్ సహకార సంఘ సభ్యులు డిజిటల్ గుర్తింపు కార్డులు పొందేందుకు జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో సంబంధిత దరఖాస్తు ఫారాలను పొందాలని జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం. వెంకయ్య గురువారం ఒక ప్రకటన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆదేశానుసారం మత్స్య సహకార సంఘ సభ్యులకు డిజిటల్ గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక


## సర్వేలన్నీ బీఆర్ఎస్ గెలుపునకు అనుకూలం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా పలు సంస్థలు నిర్వహించిన రాజకీయ సర్వేల్లో రానున్న శాసనసభ ,పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉన్నాయని, బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు బీజాని బాలరాజ్ గురువారం మండల కేంద్రంలో ఒక ప్రకటనలో తెలిపారు. కుల మతాలు రాజేస్తే ఓట్లు రాలవని, ప్రజల పక్షాన నిలిచి వారికి ఏం కావాలో తెలుసుకొని, ఆ విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు జరిగినప్పుడే ప్రజలు తమ ఓటు హక్కుతో పార్టీని దీవిస్తారని పేర్కొన్నారు. ఆ వరుసలో బీఆర్ఎస్ పార్టీ ముందుందన్నారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి 95 శాసనసభ స్థానాల నుండి 105 శాసనసభన స్థానాలు రానున్నట్లుసర్వేలు చెబుతున్నాయని వివరించారు.దీనిని బట్టి ప్రజలు,కేసీఆర్ వైపే ఉన్నట్లు తెలుస్తుందని పేర్కొన్నారు.

## నిత్యావసర సరుకులు రేషన్ కార్డుపై సరఫరా చేయాలి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

అన్ని రకాల నిత్యావసర సరుకులను నిరుపేదలకు రేషన్ కార్డు ద్వారా సరఫరా చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ కోరారు. గురువారం పట్టణంలో ని ఆపార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనానరు. అర్హులైన పేదలకు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.కనకయ్య, పేరు పైలయ్య సిహెచ్.రాజారెడ్డి, బొడ్డు ఆంజనేయులు ,పల్లె శీను, తెడ్డు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## బంజారా భవన్‌కు భూమి కేటాయించండి



నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి నియోజకవర్గ కేంద్రాల్లో గిరిజనుల కోసం గిరిజన బంజారా భవన్ కోసం వెంటనే భూమి కేటాయిస్తే రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యావతి రాథోడ్ ద్వారా రెండు కోట్ల రూపాయలు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని గురువారం భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని రాష్ట్ర ట్రైకార్ చైర్మెన్ ఇస్లావత్ రామచంద్రునాయక్ నాయక్ కోరారు. త్వరలో జిల్లా కేంద్రంలో గిరిజన భవన్ నిర్మించేందుకు మంత్రి సత్యావతి రాథోడ్ రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. వెంటనే ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి స్పందిస్తూ త్వరలో గిరిజన సంక్షేమ భవన్ కోసం ఇండోర్ స్టేడియంలో 20 గుంటల భూమిని కేటాయిస్తున్నట్లు అందుకు తీర్మానాన్ని కూడా జిల్లా కలెక్టర్ కీ పంపినట్టు తెలిపారు. అక్కడి నుంచే ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జిల్లా అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే గిరిజన భవన్ నిర్మాణం కోసం భూమి కేటాయిస్తూ అలాట్మెంట్ చేయాలని కోరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఎ. ఈకార్యక్రమంలో ఏఐబీఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెతావత్ సోమ్లాల్ నాయక్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బుక్యా మాన్య నాయక్, రాష్ట్ర కార్యదర్శి సురేష్ నాయక్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బిక్షపతి, తిరుపతి నాయక్, బాలన్ నాయక్, మహేందర్ నాయక్, వెంకట్ నాయక్, జెమ్లా నాయక్, సూర్య, సుధాకర్, లక్ష్మణ్, రెడ్డి, శ్రీనివాస్, కృష్ణ, కుమార్ పాల్గొన్నారు.

## రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీని అరెస్ట్ చేయాలి

- ప్రజాసంఘాల అధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ - భువనగిరి




భారత రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీకన బ్రిజ్ భూషణ్ ని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ, వ్యకాస, ఐద్వా, ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వ్యకాస జిల్లా కార్యదర్శి కొండమడుగు నర్సింహ, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిన రెజ్లర్ల పై లైంగిక దాడి చేసి అనేక మంది రెజ్లర్ల పై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ,రెజ్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరత్‌సింగ్‌ని అరెస్ట్ చేసి, కటినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కామన్వెల్త్ క్రీడల్లో,ఒలంపిక్స్ క్రీడలలో దేశానికి పథకాలు తీసుకువచ్చి దేశ ప్రతిష్టను ప్రపంచానికి చాటిత బీజేపీ ఎంపీ ఆ క్రీడాకారులపై లైంగిక దాడికి పాల్పడి దేశ ప్రతిష్టను అప్రతిష్ట పాలు చేశారని విమర్శించారు. భేటీ బచావో భేటీ పడావో అంటూ నినాదాలు చెప్పే మోడీ,నిత్య దేశ భక్తి గురించి మాట్లాడే బిజెపి నాయకులు ఎందుకు నోరుమెడపడం లేదని ప్రశ్నించారు.వినేష్ పోగాట్, బజ్రంగ్ పునియా, సాక్షి మాలిక్ లాంటి రేజ్లర్లు చేస్తున్న పోరాటానికి యావత్ దేశం అండగా ఉందని, ప్రజా సంఘాల మద్దత్తు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం , జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు ఈర్ల రాహుల్,చింతల శివ , ఎన్‌పీఆర్‌డీ జిల్లా నాయకురాలు లలిత, నాయకులు బందెల ఎల్లయ్య వల్దాస్ అంజయ్య, కొండాపురం యాదయ్య ఈర్లపల్లి నర్సమ్మ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సునీత చొరవతోనే బాధితులకు తగిన న్యాయం



నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో అండర్ పాస్‌ను ఇండ్లు కోల్పోతున్న బాధితులకు రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చొరవతోనే తగిన విధంగా న్యాయం జరిగిందని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం అన్నారు. పట్టణంలో రైల్వే గేట్ అండర్ పాస్ వద్ద తిరిగి ప్రారంభమైన నిర్మాణ పనులను ఆయన కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ఆలేరు అభివృద్ధిలో భాగంగా చేపట్టిన అండర్ పాస్ నిర్మాణ పనులు , నిర్మాణంలో భాగంగా ఇండ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం తరపున రావాల్సిన నష్ట పరిహారాన్ని ఎమ్మెల్యే సునీత ప్రత్యేక చొరవతో బాధితులకు న్యాయం చేశారన్నారు. అనివార్య కారణాల వల్ల అందని వారికి కూడా తొందరలో నష్టపరిహారం అందుతుందన్నారు . కొందరు వ్యక్తులు కావాలని ప్రభుత్వం పై, ఎమ్మెల్యేను విమర్శించి అనవసర రాద్ధాంతం చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు.ఎవరెన్ని విమర్శలు చేసిన మరో వంద రోజుల్లో అండర్ పాస్ నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పందుల దొడ్లకు స్థలం చూపించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సభ్యులు దాసరి పాండు

నవ తెలంగాణ -బొమ్మలరామారం

మండల కేంద్రంలో ఎరుకల కుల కుటుంబాలకు పందులు దొడ్లకు స్థలాలు చూపించి వారిని ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు.ఆ పార్టీ ఆధ్వర్యంలో ఎరుకల కులాల దొడ్లు లకు స్టాలాలు చూపించాలని ఎమ్మార్వోకు వినపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ పందులను వృత్తిగా చేసుకుని కుటుంబ జీవనం గడుపుతున్న వారి పట్ల అధికారులు ప్రజాప్రతినిధులు కక్ష ధోరణి పాటిస్తున్నారన్నారు. పందులను తీసేయాలని దౌర్జన్యంగా వాటిని చంపడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ విధానం వెంటనే ఉపసంహరించుకోవాలని కులానికి సంబంధించిన కుటుంబాలు రోడ్డు మీద పడుతున్నాయని అధికారులకు చెప్పిన గాని నిర్లక్ష్యం వహిస్తున్నారని చిత్తశుద్ధితో వెంటనే ఎరుకలు కులాలకు సంబంధించిన పందులకు ప్రభుత్వం స్థలాలు చూపించి ఆ కుటుంబాలను ఆదుకోవాలనిడిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ర్యకలశ్రీశైలం ,నాయకులు యాదయ్యయ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలి

నవతెలంగాణ- బీబీనగర్



జిల్లాలో రైస్ మిల్లర్ల దోపిడీ అధికంగా ఉందని కావున వాటిని వెంటనే అరికట్టాలని సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు బుద్ద వెంకటేష్, బీబీనగర్ మండల కార్యదర్శి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని గూడూరు గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు పరిశీలించి మాట్లాడుతూ ధాన్యం రంగు మారిందని విజయం శాతం తక్కువ ఉందని, నేచర్ రాలేదని కుంటి సాకులతో తక్కువ రేటుకు కొనుగోలు చేస్తున్నారన్నారు. రెండు నుండి మూడు కిలోలు బస్తాకు తగ్గించి తీసుకుంటున్నారని ఆవేదన చెందారు, కానీ ప్రభుత్వ మాత్రం ప్రతి ఒరిగిందనుకుంటామని ప్రకటించి నా మిల్లర్లు మాత్రం ప్రభుత్వం మాట వినడం లేదన్నారు. జిల్లాలో అనేక మార్కెట్లో కొరిధాన్యం తూకాలు వేసి లారీలు రాక మార్కెట్లో నిల్వ ఉన్నాయని అకాల వర్షాలు పడితే అది నష్టాన్ని రైతులే భరించాలి తప్ప ప్రభుత్వం ఏమాత్రం ఆదుకోదని వారు విమర్శించారు, గూడూరు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద పది రోజుల నుండి లారీలు రావడంలేదని ఇప్పటివరకు 1300 బస్తాలు కాంటా వేసి సిద్ధంగా ఉన్నాయని అన్నారు, సంబంధిత అధికారులు లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సిపిఎం మండల నాయకులు సత్యనారాయణ, కిరణ్, రైతులు వనం సత్యనారాయణ రెడ్డి, నరూరి రాజు, నోముల బాల్ రెడ్డి, కుశంగులకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అలైన్‌మెంట్ మార్చాలని తీర్మానం

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పర్యవేక్షణలో ఆమోదం

నవతెలంగాణ -భువనగిరిరూరల్



ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని గత కొద్ది నెలలుగా రాయగిరి గ్రామస్తులు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించగా గురువారం భువనగిరి పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పర్యవేక్షణలో మున్సిపల్ ఎళిసెబత్రఎశ్రీస ఎనబోయిన ఆంజనేయులు అధ్యక్షతన ప్రత్యేక సమావేశ నిర్వహించి, అలైన్మెంట్ మార్చాలని తీర్మానం చేశారు. ఆర్ ఆర్ ఆర్ రోడ్డుకు పేద ప్రజల భూములు, గతములో నేషనల్ హైవే కు, కాళేశ్వరం ప్రాజెక్టుకు, యాదగిరిగుట్ట రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయామని ఎమ్మెల్యే కు విన్నవించారు. దగ్గరుండి మున్సిపల్ సమావేశంలో ఆర్ఆర్ఆర్ అలైన్మెంట్ మార్చాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు.తీర్మానం చేయించడం పై ఎమ్మెల్యేకు , మునిసిపల్ ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్టు అక్రమ అరెస్టు సరికాదు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ప్రజల కోసం నిష్పక్షపాతంగా పనిచేస్తున్న యూట్యూబ్ ఛానల్ జర్నలిస్టు దాసి శంకర్‌ను అరెస్టు అక్రమ అరెస్టు సరికాదని, సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ.ఇక్బాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పై పలు కథనాలు వెలుగులోకి తీసుకువచ్చినందుకే పోలీసులచే అక్రమంగా శంకర్ ని అరెస్టు చేశారని పేర్కొన్నారు . ఇటీవల శంకర్ మరొక వ్యక్తిని తిట్టాడని, వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు విచారించారని , రెండు వారాలు గడిచిన తర్వాత ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా, కుటుంబ సభ్యులకు తెలపకుండా అరెస్టు చేయడమేంటని ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధంగా జర్నలిస్టు హక్కులను హరించడం సరికాదని పేర్కొన్నారు.

శంకర్ అరెస్ట్ గురించి ఎస్సై వెంకట శ్రీనివాసుని వివరణ కోరగా వ్యక్తిని తిట్టిన కేసులో ఫిర్యాదు అందగా, విచారణ జరిపి ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగిందని, దర్యాప్తు అనంతరం ఉన్నతాధికారుల సూచన మేరకు అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించినట్టు తెలిపారు.

## దశదిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే పైళ్ల, కుంభం

నవతెలంగాణ- వలిగొండ రూరల్



మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో స్థానిక సర్పంచ్ కొమురెల్లి సరిత సంజీవరెడ్డి అత్త దశదిన కర్మ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు హాజరై కొమురెల్లి కమలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజు,పీఏసీఎస్ చైర్మెన్ సురకంటి వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ నోముల మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, పహిల్వాన్ పురం సర్పంచ్ తుమ్మల వెంకట్ రెడ్డి, పల్స%శీ% రమేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, బోళ్ల శ్రీనివాస్, పల్లెర్ల సుధాకర్, కునపూరి శ్రీశైలం, దంతూరి నరేష్ కుమార్, దేవరపల్లి భూపాల్ రెడ్డి, అప్పిడి లక్ష్మారెడ్డి, జంగారెడ్డి, గూడూరు కృష్ణారెడ్డి, అయిటిపాముల సత్యనారాయణ, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కంపు కొడుతున్న అండర్ డ్రైయినేజీ



నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని సారాజిపేట జెడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాల మధ్యన రోడ్డు పక్కన అండర్ డ్రైయినేజీ నిండి ప్రవహిస్తూ కంపు కొడుతుందని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కంతి నాగరాజు అన్నారు. గురువారం పాఠశాల సమీపంలో ఉన్న అండర్ డ్రైయినేజీ పరిశీలిస్తూ మాట్లాడుతూ 20 రోజులలో పాఠశాలలు తెరవడం జరుగుతుందన్నారు .ఇటీవల నిర్మించిన అండర్ డ్రైయినేజీ లీకవ్వడం పాఠశాల మైదానంలోకి వెళ్లడం బాధాకరమన్నారు. తొందరలోనే విద్యార్థులు పాఠశాలకు రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు . చుట్టుపక్కల ఉండే ఇండ్ల ప్రజలు కూడా కంపు కొడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో సిద్దులు, వెంకటేష్, లాలు ప్రసాద్ ,సాయి కిరణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం పంపిణీ

నవతెలంగాణ- ఆలేరు రూరల్

మండలంలోని మందనపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన దడిగ లక్ష్మి కుటుంబ సభ్యులను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య గురువారం పరామర్శించి 50 కిలోల బియ్యం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నోముల వెంకటేష్ ,గౌరవ అధ్యక్షులు ఉట్కూరి అంజయ్య ,నోముల చంద్రయ్య, కడకంచి పద్మరాజు ,వెంకటేష్, రాములు, ఉటుకూరి సురేష్ ,చంద్రయ్య ,వెంకటేష్, ప్రవీణ్ ,సాయి, శీను, బాలరాజు, రవి, రమేష్, రాములు, మల్లేష్ ,ఉపేందర్ ,మధు ,కృష్ణ ,రాజు తదితరులు పాల్గొన్నారు..

## ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- వలిగొండ రూరల్



మండల పరిధిలోని పులిగిల్ల గ్రామ సర్పంచ్ జక్క వెంకట్ రెడ్డి మాజీ సర్పంచ్ వేముల మల్లయ్య మరణించినందున రూ. 5000 ఆర్థిక సహాయం బుధవారం కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ పైళ్ల గణపతి రెడ్డి, వార్డు సభ్యులు వేముల మారయ్య, గిరి, రాములు,పల్లెర్ల నర్సింహ్మకార్తిక్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ పండుగ ఉత్సవాల్లో కుంభం

నవతెలంగాణ- భువనగిరిరూరల్



మండలంలోని బస్వాపూర్ గ్రామంలో జరుగుతున్న దుర్గమ్మ, నల్ల పోచమ్మ, కాటమయ్య, పెద్దమ్మ తల్లి ఉత్సవాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ పాండు, చిక్కుల వెంకటేశం, కోట పెద్ద స్వామి,మాజీ ఎంపీటీసీ మచ్చ నర్సింహ, పాశం శివానంద్, ఆదినారాయణ, జంగయ్య యాదవ్, అంజనేయులు, బాబు,శ్రీనివాస్, పాక వెంకటేష్ యాదవ్, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు కార్తిక్ పాల్గొన్నారు.

## గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్ సాధించిన ఘనత ఏఐబీఎస్ఎస్‌దే

నవతెలంగాణ -భువనగిరి




గిరిజనులకు 6 శాతం నుంచి పది శాతం రిజర్వేషన్, హైదరాబాద్ నడిబొడ్డున బంజారాహిల్స్ లో బంజారా భవన్ ను సంపాదించుకున్న ఘనత ఏఐబీఎస్ఎస్ లదే అన్ని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ట్రైకార్ చైర్మెన్ ఇస్లావత్ రామచంద్రునాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏఐబీఎస్ఎస్ అధ్వర్యంలో గిరిజన సమస్యలపై నిర్వహించిన గిరిజన నేతలతో రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఉన్న గిరిజన ప్రజలను మేలుకొల్పడానికి, గిరిజన సమస్యల పరిష్కారం కోసం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటుందని త్వరలో జిల్లా కేంద్రంలో గిరిజన భవన్ ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందనితెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆసంఘం రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ట్రైకార్ చైర్మెన్ ఇస్లావత్ రామచంద్రునాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెతావత్ సోమ్లాల్ నాయక్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బుక్యా మాన్య నాయక్, రాష్ట్ర కార్యదర్శి సురేష్ నాయక్ లు నూతన కమిటీ ఎన్నుకున్నారు. , జిల్లా అధ్యక్షుడు కరంటోత్ బిక్షపతి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కేతావత్ తిరుపతి నాయక్, ఉపాధ్యక్షులుగా బానోతు బాలన్ నాయక్, చక్కునాయక్, కార్యదర్శిగా ధరావత్ పాండు నాయక్, చందు నాయక్, కోశాధికారిగా కెతావత్ సుధాకర్ నాయక్, ఉద్యోగ కార్యదర్శిగా, లకావత్ సురేష్ నాయక్, బానోత్ సోమాని నాయక్, శ్రీనివాస్ నాయక్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో పీఏసిఎస్ వైస్ చైర్మెన్ కేతావత్ మహేందర్ నాయక్, జెమ్లా నాయక్, లక్ష్మణ్ నాయక్, రెడ్డినాయక్, సూర్యనాయక్, క్రిష్ణానాయక్, కుమార్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన హరిశంకర్

నవతెలంగాణ -ఆలేరుటౌన్

హైదరాబాద్, నాగోల్ లోని శుభం కన్వేన్షన్ లో నిర్వహిస్తున్న బీజేపీ ఓబీసీ మెర్చా ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ హాజరయ్యారు. సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సుధ గాని ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పెండ్లిరోజు వేడుకల్లో బీర్ల ఐలయ్య

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గంలోని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి పెండ్లి రోజు వేడుకలకు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి , కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య హాజరై వేడుకలు నిర్వహించారు. వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## లేబర్ కార్డుల చెక్కుల పంపిణీ

నవతెలంగాణ- ఆలేరురూరల్



మండల పరిధిలోని వివిధ గ్రామాల భవన నిర్మాణ కార్మికులకు పెయింటర్స్ కార్మికులకు చెక్కులను భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల మారయ్య పెయింటర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పంగ కిషన్ ఒక లక్ష 30 వేల రూపాయల సాధారణ మరణానికి 30 వేల 80 రూపాయలు ఆడపిల్ల పెళ్లి కానుకగా 12 మంది లబ్దిదారులకు గురువారం ఆలేరులో అందజేశారు ..ఈ కార్యక్రమానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కి లేబర్ కార్డు పాలసీ ద్వారా కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డికి , ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మొయిద్దీన్ ,జిల్లా లేబర్ ఆఫీసర్ కందుల నర్సింగరావు ,పంగ దశరథ ,సుంచు మహేందర్, రవి ,రాజేందర్ ,బాబు ,సదానందం, బిక్షపతి ,వినయ్ పాల్గొన్నారు.

## దోపిడీ వ్యవస్థ కూల్చివేతతోనే సమ సమాజ నిర్మాణం

నవతెలంగాణ -ఆలేరుటౌన్




దోపిడీ వ్యవస్థ కూల్చివేతతోనే సమ సమాజం నిర్మించబడుతుందని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి జనార్ధన్ అన్నారు. గురువారం ఆలేరు పట్టణంలో టీఎన్‌జీఓ భవనంలో ఇక్కిరి ధర్మన్న 18వ వర్ధంతి నిర్వహించారు.ముందుగా భవనం ముందు అమర వీరుల స్మారక స్థూపం వద్ద జండాను డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్ ఎగురవేశాడు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర బోయిన రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు బర్మ బాబు, జిల్లా నాయకులుపిన్నపు రెడ్డి రాఘవ రెడ్డి,పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.సీత, జిల్లా నాయకురాలు పద్మ శశిరేఖ, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

### ధర్మన్న అమరత్వం చిరస్మరణీయం

ఆలేరురూరల్: పీడిత ప్రజల కోసం సమ సమాజ స్థాపనకు తన ప్రాణాలను అర్పించిన విప్లవోద్యమ ధర్మన్న అమరత్వం చిరస్మరణీయమని సీపీఐ ఎంఎల్ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి అన్నారు .ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో అఖిల భారత రైతుకులిసంఘం డివిజన్ అధ్యక్షులు టంగుటూరు గ్రామ సర్పంచ్ కామ్రేడ్ ఈక్కిరి ధర్మన్న 18వ వర్ధంతి సభ జరిగింది. సభకు ముందు అమరుల స్థూపం వద్ద జెండా ఎగరవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం నూతన ప్రజాస్వామ్య విప్లవం కోసం పరితపించిన గొప్ప విప్లవ నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సహదేవ్ నాయకులు కళ్లెపు అడవయ్యా గడ్డం నాగరాజ్ ఈక్కిరి శ్రీనివాస్ మార్కోడు సిద్దేశ్వర్ టంగుటూరు సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి మామిడాల బాల మల్లేష్ ఎలగందుల సిద్దులు , కళ్లెపు శంకర్ కొత్తపేట వీరమల్లు పంజాల మురళి శిఖలం కుమారస్వామి, మామిడాల ప్రవీణ్ ఇక్కిరి మధు కొత్తపేట బాలరాజ్ ఇక్కిరి సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు భావాలను పునికి పుచ్చుకొని ఉద్యమ స్ఫూర్తితో ప్రజలకు సేవలు

- ఆలేరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ కుడుదుల నగేష్

నవతెలంగాణ- ఆలేరుటౌన్



ఆరుట్ల రామచంద్రారెడ్డి,కమలాదేవి ,ధర్మ బిక్షం వంటి కమ్యూనిస్టు నేతల, ఆశయాలకు అనుగుణంగా కమ్యూనిస్టు భావాలను పునికి పుచ్చుకొని, ఆలేరు నియోజకవర్గంలో శాసనసభ్యునిగా ప్రజలకు సేవలందించానని ఆలేరు మాజీ శాసనసభ్యులు, యాదాద్రి భువనగిరి జిల్లా ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ ఎర్కొన్నారు. ప్రస్తుతం వేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాలు, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న వ్యూహం, ఆలేరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యల గురించి గురువారం ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో మాజీ శాసన సభ్యునిగా అన్ని వర్గాలతో తనకి సంబంధాలు ఉన్నాయన్నారు. ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తను పోటీ చేస్తానని, కాంగ్రెస్ పార్టీ విధానానికి కట్టుబడి ఉంటూ పనిచేస్తానని వివరించారు. గత 30 సంవత్సరాలుగా ఆలేరు నియోజకవర్గం లో రాజకీయంగా సుదీర్ఘ అనుభవం ఉందని , తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలో పనిచేశానన్నారు. ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ పోటీ చేసి గెలుపొంది, చట్టసభలో శాసనసభ్యునిగా ప్రజల కోసం పనిచేసి అనేక అభివృద్ధి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి, అభివృద్ధి అంటే నగేష్, నగేష్ అంటే అభివృద్ధి అనే విధంగా ఆలేరు నియోజకవర్గం లోని ప్రజలల్లో సుస్థిర స్థానం సంపాదించానన్నారు. ఆరుట్ల రామచంద్రారెడ్డి, కమలాదేవి తెలంగాణ సాయుధ పోరాట యోధుల వారసత్వం పునికి పుచ్చుకొని, కమ్యూనిస్టు బావాలు నిండుగా నింపుకొని , నక్సలైట్ల ఆలోచనలకు అనుగుణంగా, సీపీఐ(ఎం) ,సీపీఐ, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీల ఉద్యమ స్ఫూర్తిని పునికి పుచ్చుకొని అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యేగా తను పనిచేశానని వివరించారు. కమ్యూనిస్టుల ఎజెండాను అమలుపరచానన్నారు.కాంగ్రెస్ పార్టీలో రాచరిక వ్యవస్థ లేదని, ప్రజాస్వామ్య వ్యవస్థ ఉందని, ఆలేరు అసెంబ్లీ స్థానంలో పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకొని పనిచేస్తున్న వారు ఉన్నారని,టికెట్ ఆశించేవారు ఉంటారని తప్పు లేదని, ఎవరి సొంతం కాదని, కాంగ్రెస్ పార్టీ అందరిదని, పనిచేసే ప్రతీ కార్యకర్త ఎవరైనా టికెట్టు ఆశిస్తాడని, అరువుడని పోటీ చేసే అవకాశం ఉంటుందన్నారు. టికెట్ ఆశించడంలో తప్పు లేదన్నారు. బీఫామ్ ఎవరికి వస్తే వారే కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధని పేర్కొన్నారు.తాను కాంగ్రెస్ పార్టీ వర్గం అన్నారు.ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విప్పుగా పనిచేస్తుందని, తిరిగి ఎమ్మెల్యేగా తను పోటీ చేస్తుందని , ధైర్యం ఉన్నవాళ్లే ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని, ఎవరి పార్టీ వారిదేనని అన్నారు. రాబేయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధిచెందుతుందని పేర్కొన్నారు.

## మినీ మహానాడును విజయవంతం చేయండి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఈనెల 22 న మిర్యాలగూడలో నిర్వహించే తెలుగుదేశం పార్టీ నల్లగొండ పార్లమెంట్ మినీ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ నల్లగొండ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎల్వీ. యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి సంబంధించి గతంలో నల్లగొండ నియోజకవర్గం అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ చేసిన కృషి, 8 సంవత్సరాలలో కెసిఆర్ ప్రజలకు చేసిన వాగ్దానాలు అమలు చేయలేక పోయిన విషయాలను తెలుపుతూ నల్గొండ నియోజకవర్గం ఆధ్వర్యంలో జిల్లా టీడీపీ కార్యాలయంలో గురువారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా జరుపుకునే ఈ మహానాడు కార్యక్రమానికి నల్గొండ నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, కూరెళ్ల విజయకుమార్, గుండు వెంకటేశ్వర్లు, ఎం.ఏ. రఫీక్, బొంత రమేష్, కారింగు జనార్దన్,డి నర్సింహారావ్, గోగు నాగరాజు,ఎం.ఎ. సిద్దిక్, వీర్ల పరమేష్, కొండేటి దయాకర్, పంతంగి సైదులు, కొప్పు శంకర్, దండెంపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించాలి

**మార్కెట్ చైర్మెన్ మర్ల చంద్రారెడ్డి**

నవతెలంగాణ-నిడమనూరు

ఏ రంగంలో నైనా ఉత్తమ ప్రతిభ ఉన్న వాళ్ళను ప్రోత్సహించాలని మార్కెట్ చైర్మెన్ మర్ల చంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పని చేసే సిబ్బంది పిల్లలు సుద్దుల హర్షిత పదవ తరగతిలో 9.5 జీపిఎ ఇంటర్‌లో బానాగయ్య కూతురు యామిని ఎంసీసీ విభాగం లో 966 మార్కులు సాధించడం పట్ల ఆయన విద్యార్థులను శాలువా కప్పి మేమెంటో అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి జీవితానికి అవసరమైన బాటలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తు విద్యతోనే సాధ్యమని తెలిపారు. తల్లిదండ్రుల మీద ఆధారపడకుండా జీవిత లక్ష్యాలను సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి తోట చందర్‌రావు, సూపర్ వైజర్ మౌనిక, రమాదేవి, అనిత పాల్గొన్నారు.

## డివైడర్ ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ పట్టణంలోని డివైడర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్‌కు చెందిన శేఖర్(34) దేవరకొండ పట్టణం నివాసాలలో గ్రానైట్ బండల పనులు చేస్తూ నివసిస్తున్నాడు. బుధవారం రాత్రి దేవరకొండ పట్టణంలో పని ముగించుకుని తన బైకుపై మాచర్లకు వెళుతుండగా పట్టణ శివారులోని చిన్న దర్గా వద్ద డివైడర్ ఢీకొని తీవ్ర గాయాలు అయ్యాయి. ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేసి హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎం .శంకర్ తెలిపారు.

## ప్రతి వార్డులోనూ ఆర్ఆర్ఆర్ కేంద్రాలు

నవతెలంగాణ-దేవరకొండ

మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ షెహర్‌లో భాగంగా ఈనెల 20 వ తేదీన పట్టణంలోని 20 వార్డులలో రియూజ్, రెడ్యూజ్, రీసైకిల్( ఆర్ఆర్ఆర్) కేంద్రాలను వార్డు కౌన్సిలర్ చేతుల మీదుగా ఏర్పాటు చేయనున్నామని కమిషనర్ వెంకటయ్య తెలిపారు. గురువారం స్థానిక పురపాలక సంఘంలోని అన్ని విభాగాల సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రాలను 20 వ తేదీ నుండి జూన్ 5వ తేదీ వరకు ఉంటాయని, వాటి బాధ్యత వార్డుకు సంబంధించిన వార్డు ఆఫీసర్, ఆర్పీలదన్నారు. వార్డు ప్రజల ఇంట్లో ఉన్న పాత సామాన్లు, బట్టలు, పుస్తకాలు, సీసాలు, కాగితాలు మొదలైనవి ఏవైనా సరే బయట పడేయకుండా రియూజ్, రెడ్యూజ్, రీసైకిల్ కేంద్రాలకు తరలించవలె అన్నారు. వార్డు ఆఫీసర్ లు ఈ కేంద్రాల గురించి తమకు సంబంధించి వార్డు ప్రజలకు తెలిసేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఎంపిక చేసిన రియూజ్, రెడ్యూజ్, రీసైకిల్ కేంద్రాలు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించాలన్నారు.

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునిగా దినేష్

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు పట్టణానికి చెందిన యాసరాణి దినేష్‌ను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా ప్రధాన కార్యదర్శిగా కాటం వెంకన్నను నియమిస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నరసింహగౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్ మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన పట్టణ అధ్యక్షుడు దినేష్ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బతుకు దెరువు కోసం వచ్చి ..కాలువలో పడి శవమై

నవతెలంగాణ-పెద్దవూర



బతుకు దెరువు కోసం వచ్చి కాలువలోపడి శవమై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పెద్దవూర మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం, పెద్దపాలెం గ్రామానికి చెందిన షేక్ లాల్ సాహెబ్(50) గత రెండు నెలల క్రితం తన భార్య పిల్లలతో కలిసి పెద్దవూర సమీపంలోని నాయినవాని కుంట స్టేజి వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకొని అక్కడ పట్టాలను ధాన్యం తడవకుండా వేసే కవర్‌లు కిరాయికి ఇచ్చుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం సాయంత్రం తన యూనికార్న్ మోటార్ సైకిల్ పై నిడమనూరు మండలంలోని పార్వతీపురంకు వెళ్లాడు. అక్కడ పని చూసుకొని, ఒక ఇనుప మంచంను తన బండి పై తీసుకొని పెద్దవూరకు రాత్రి సమయంలో తిరిగి వస్తుండగా బట్టుగూడెం గ్రామపంచాయితి పరిధిలోని కొత్తగూడెం గ్రామం శివారులోకి వచ్చేసరికి అతని బండి అదుపు తప్పి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రక్కన గల కాలువలో బండి మంచంతో పాటు పడి పోయాడు. దీంతో బలమయిన గాయాలు కావడంతో అక్కడికక్కడే చనిపోయాడు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మృతుడి భార్య ద్రాక్షబి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ పరమేష తెలిపారు.

## జంగయ్య మరణం పార్టీకి తీరని లోటు

- **సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం**

నవతెలంగాణ-మర్రిగూడ



తిరుగండ్లపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు మావిల్ల జంగయ్య మరణం పార్టీకి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం మావిళ్ళ జంగయ్య దశదినకర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి మాట్లాడారు. జంగయ్య వారసత్వంగా కమ్యూనిస్టు పార్టీలో చేరి పార్టీకి బలోపేతానికి కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన సేవలు గుర్తిస్తూ విప్లవ వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్, ప్రజానాట్య మండలి అధ్యక్షుడు చెల్లం పాండు రంగారావు,కార్యవర్గ సభ్యులు ఎరుకల నిరంజన్, గ్రామ శాఖ కార్యదర్శి, అల్వాల నర్సింహ్, బాలకిషన్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మీ పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా

- **ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

నవతెలంగాణ-దేవరకొండ



పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి కొండంత భరోసా అని దేవరకొండ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ మండలానికి చెందిన 24 మందికి రూ.24లక్షలు, డిండి మండలానికి చెందిన 12మందికి రూ.12లక్షలు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను, చీరలను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకళ్యాణ లక్ష్మీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు రాజు, జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు టీవీఎన్.రెడ్డి, మునికుంట్ల వెంకటరెడ్డి, పొన్నబోయిన సైదులు, మేకల కాశన్న, గోసుల అనంతగిరి, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బావోజిలకు గౌరవ వేతనం అందించాలి

నవతెలంగాణ-దేవరకొండ

గిరిజన దేవాలయాలలో పని చేసే బావోజీలకు ధూప దీప నైవేద్యం పథకం ద్వారా గౌరవ వేతనం అందించాలి అని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కోరారు. గురువారం మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో అత్యధికంగా గిరిజనులు ఉంటారని, గిరిజన దేవాలయాలలో పని చేసే బావోజీలకు ధూప దీప నైవేద్యం పథకం ద్వార గౌరవ వేతనం అందించాలని కోరారు. నెల రోజులలో బావోజీలకు గౌరవ వేతనం అందిస్తాం అని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి హామీ ఇచ్చారు అని ఎమ్మెల్యే తెలిపారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మర్రిగూడ యువజన నాయకుడు నల్లపాండు ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థంతో నల్ల పాండు అన్న మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్య ఆధ్వర్యంలో కామినేని హాస్పిటల్ నార్కట్ పల్లి వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో వైద్యులు మర్రిగూడ గ్రామ, మండల ప్రజలకు జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, కంటి పరీక్షలు, దంత పరీక్షలు, స్త్రీలకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ కట్కూరి వెంకటేశం, ఎస్సై రంగారెడ్డి, ఎంపీటీసీ సిలువేరు విష్ణు, వార్డు మెంబర్లు, పందుల రాములు, వెంకటేష్, యాదయ్య, రఘు, కామినేని వైద్య బృందం, మర్రిగూడ గ్రామ, మండల ప్రజలు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల వెబ్ పోర్టల్‌ను ప్రారంభించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మహిళా, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ నల్లగొండ వారి ఆధ్వర్యంలో వయో వృద్ధుల పోషణ ఫిర్యాదుల వెబ్ పోర్టల్‌ను జిల్లా అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. పిల్లల నిరాధారణకు గురైన తల్లిదండ్రులు తమ పిల్లలపై ఫిర్యాదులను ఉంటే tsseniorcitizens.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. వయో వృద్ధులు మొబైల్ ఫోన్ ద్వారా గాని, ఆన్‌లైన్ సేవా కేంద్రాలు అయిన మీ సేవ కేంద్రాల ద్వారా, లేదా వారి ఇంటి నుండే నేరుగా ఈ వెబ్ పోర్టల్ లో ఫిర్యాదులు నమోదు చేయవొచ్చని పేర్కొన్నారు. జిల్లాలోని 3 రెవెన్యూ డివిజన్ల పరిధిలోని అన్నీ దరఖాస్తులను ఇక నుండి ఆన్లైన్ లో దరఖాస్తు చేయాలని గతంలో ఇచ్చిన దరఖాస్తులను కూడా ఆన్లైన్ చేయాలి అని ఆదేశించారు. ఎవరైనా ఇట్టి విషయములో ఫిర్యాదు చేసే విధానములో సమస్యలు ఉంటే హెల్ప్ లైన్ నెం.14567 ని సంప్రదించాలని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ వారు రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించి అనంతరం ఆపదలో ఉన్న వయోవృద్ధుల కోసం కోసం రెస్క్యూ వాహనము (చేయూత వెహికిల్)ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని కేవీ.కృష్ణవేణి, క్షేత్ర భాధ్యత అధికారి ఎం.నాగిరెడ్డి, కార్యాలయ సిబ్బంది జి.శ్రీహరి, జె.వెంకట్ రెడ్డి, వయో వృద్ధుల సంక్షేమ సంఘం జిల్లా సభ్యులు ఎస్.మల్లిఖార్జున్, సుదర్శన్ రెడ్డి, బి.శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి అవకాశాలను అందిపుచ్చు కోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి కల్పన అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని విజేత డిగ్రీ పీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న కళాశాల ప్రిన్సిపల్ ధనుంజయను ఆమె అభినందించారు. ఎంఎస్ఎన్ ల్యాబ్, పేటియం, ఎస్బీఐ లైఫ్ ల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళాకి 200లకు పైగా అభ్యర్థులు హాజరైనట్లు దనుంజయ తెలిపారు. తమ కళాశాలలో చదువుతో పాటు ఉపాధి అవకాశాలను చూపుతున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన వారికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి పద్మ, పారా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ బాలకృష్ణ, ఆయా కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జీలుగతో అధిక దిగుబడులు

నవతెలంగాణ-కేతేపల్లి

ప్రస్తుత వానాకాలం సీజన్‌లో పంటల సాగుకు దుక్కిలో జీలుగా జనుము విత్తనాలను సాగు చేసినట్లయితే అధిక దిగుబడును సాధించవచ్చని కేతేపల్లి మండల వ్యవసాయ అధికారి బీ. పురుషోత్తం తెలిపారు. గురువారం కేతేపల్లిలో అందుబాటులో ఉంచిన జీలుగ, జనుము విత్తనాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. వానాకాలం 2023-24 సంబంధించి రాయితీపై సరఫరా చేయుటకు కేతేపల్లి ప్రాథమిక సహకార సంగం నందు అందుబాటులో ఉన్నాయని, కావున రైతులు ఈ అవకాశం ఉపయోగించుకోవాలన్నారు. అవసరం ఉన్న రైతులు తమ పట్టాదార్ పుస్తకం, ఆధార్ కార్డు తీసుకొని వ్యవసాయశాఖ కార్యాలయంలో సంప్రదించగలరు. ప్రభుత్వ రాయితీ మినహాయించిన తర్వాత జీలుగ 30కేజీల బస్తా ధర రూ. 842.70 (రైతు చెల్లించవలసినది). జనుము 40 కేజీ బస్తా ధర. రూ. 1224.80. పచ్చిరొట్ట పంటలను పూత దశలో నేలలో కలియ దున్నటం వలన భూమికి నత్రజని స్థిరీకరణ జరిగి నేల భూసారం పెరుగుతుందని తెలిపారు.